

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :337 01 ఆదివారం నవంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

ఎల్‌నినో ఎఫెక్ట్..

2 లో



తాగునీటి కోసం రూ.120 కోట్లు..

-ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు

-నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు

-ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు

-బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు

-స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

తేని జైలు ఘటనపై సీఎం విజయ్ సీరియస్..

అధికారులకు కీలక ఆదేశాలు

-తేని జైలు నుంచి 17 మంది ఖైదీలు పరారైన ఘటన

-జైలు సూపరింటెండెంట్ నాగేశ్వరన్‌పై సస్పెన్షన్ వేటు

-మరో సీనియర్ అధికారి బబిల్, 9 మంది సిబ్బంది సస్పెండ్

-రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో భద్రత పెంచాలని సీఎం విజయ్ ఆదేశం

-విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలని హెచ్చరిక



తమిళనాడులోని తేని జిల్లా జైలు నుంచి 17 మంది విచారణ ఖైదీలు పరారైన ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది.

మిగతా 2 లో

రాప్తాడు ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర


దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

-ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

-తరగతి గదిలో రంపంతో బాలికపై ఉన్మాది అమానుష దాడి


-నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశం

02



ఇస్రో ప్రయోగం సక్సెస్..

శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు



-జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహం విజయవంతం

-ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ అభినందనలు

-స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతం అవుతుందని వెల్లడి

కీలక సాంకేతికతల్లో - ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం దోహదపడుతుందని వ్యాఖ్య

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "జీఎస్ఎల్వీ-ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు.

వివరాలు 2లో

స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ చేతుల్లో ఉండకూడదు..

నోబెల్ గ్రహీత కీలక వ్యాఖ్యలు



-స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ నుంచి తప్పించాలని క్రుగ్‌మన్ వ్యాఖ్య

-జాతీయ భద్రతపై పైవేటు వ్యక్తుల నిర్ణయాలు ప్రభావం చూపకూడదని అభిప్రాయం


-కీలక సాంకేతిక వ్యవస్థలపై ప్రభుత్వ నియంత్రణ అవసరమని క్రుగ్‌మన్ వాదన

ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ కీలక పాత్ర

-డ్రోన్ల నిర్వహణ, సైనిక సమాచారానికి ఉపగ్రహ ఇంటర్నెట్ వినియోగం

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేతుల్లో ఉన్న స్టార్‌లింక్ నియంత్రణను ఆయన నుంచి తప్పించాలని నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త పాల్ క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు.ఓ ప్రైవేటు వ్యక్తి నిర్ణయాలు ఓ దేశ భద్రతపై ప్రభావం చూపే స్థాయిలో ఉండకూడదని స్పష్టం చేశారు. స్టార్‌లింక్ ఇప్పుడు కేవలం ఇంటర్నెట్ సేవ మాత్రమే కాదని, యుద్ధంలో కీలకమైన సైనిక సాంకేతిక వ్యవస్థగా మారిందని పేర్కొన్నారు.

మిగతా 2 లో



కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు..

అమిత్ షా తీవ్ర ఆరోపణలు

- ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ
- దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా
- అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య

పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారన్న షాసర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను పక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలో నిర్వహించిన 'ఏక్తా రన్' కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్దార్ పటేల్ స్మారకంగా ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించారని షా గుర్తుచేశారు.

మిగతా 2 లో

ప్రభుత్వ బ్యాంకును ప్రైవేటుకు అప్పగిస్తారా?

: ఐడీబీఐ డీల్‌పై కేటీఆర్ ఫైర్

-బ్యాంకు ఆస్తుల విలువను ఉద్దేశపూర్వకంగా తగ్గిస్తున్నారని ఆరోపణ

-రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వస్తే నిబంధనలు మార్చడంపై ప్రశ్నలు

-ఉద్యోగుల ఆందోళనలను కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపాటు



ఐడీబీఐ బ్యాంకు ప్రైవేటీకరణ ప్రతిపాదనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు జాతి సంపదని, వాటి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి అమ్మజూపడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పలు కీలక ప్రశ్నలు సంధించారు."ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రిజర్వ్ ధర కంటే తక్కువకు బిడ్లు వచ్చినప్పుడు నిబంధనలు, మదింపు పద్ధతులను ఎందుకు మార్చారు? ఐడీబీఐ ఉద్యోగులు లేవనెత్తుతున్న ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన నగరాల్లో బ్యాంకుకు అత్యంత విలువైన భూములు, స్థిరాస్తులు ఉన్నాయని, వాటి విలువను సరిగ్గా లెక్కించారా? లేదా? అని నిలదీశారు.

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన..

పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్



-అల్పపీడన ప్రభావంతో తెలంగాణలో ఐదు రోజుల వర్ష సూచన

-నేటి నుంచి నవంబర్ 4 వరకు వానలు కురిసే అవకాశం


-హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. నేటి నుంచి నవంబర్ 4వ తేదీ వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది.వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, అల్పపీడనం వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతోంది

మిగతా 2 లో

హైదరాబాద్‌లో హైడ్రా చర్యలు..

2 లో



రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద కూల్చివేతలు

-రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద నిర్మాణాల కూల్చివేత

-చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపిన అధికారులు

-40 ఏళ్లుగా పన్నులు కడుతున్నామంటున్న యజమానులు

-అధికారుల చర్యలపై హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

ఇంధన సరఫరాకు అంతరాయం కల్పించడాన్ని ఖండిస్తున్నాం



చమురు సరఫరా పై ఆంక్షలు, కీలక చమురు రవాణా మార్గాలను అడ్డుకోవడం వంటి చర్యల ద్వారా ప్రపంచ చమురు సరఫరాకు అంతరాయం కలిగించడాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. చమురు ధరలను గుప్పిట్లో ఉంచుకునేందుకే కొన్ని దేశాలు ఇంధన వాణిజ్యంపై ఉద్దేశపూర్వకంగా దాడులు జరుపుతున్నాయని ఆయన విమర్శించారు.

వివరాలు 2లో

ప్రజావీక్షణం
దినపత్రిక

కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు..

అమిత్ షా తీవ్ర ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

ఈ స్మారక నిర్మాణం ద్వారా పటేల్ సేవలు, ఆయన వ్యక్తిత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు.దేశ సమైక్యతకు పటేల్ చేసిన కృషిని అమిత్ షా ప్రస్తావించారు. కేవలం 1,218 రోజుల్లోనే ఆయన అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారని వ్యాఖ్యానించారు.దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని షా పిలుపునిచ్చారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'నషా ముక్త్ భారత్' సాధనతోనే 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా ముందడుగు వేయగలమని అన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజం నిర్మూలన దిశగా దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు షా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయిలో భారత్‌లో విలీనమైందని, నక్సలిజం నిర్మూలనకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు.

స్టార్‌లింక్ నియంత్రణ మస్క్ చేతుల్లో ఉండకూడదు..

నోబెల్ గ్రహీత కీలక వ్యాఖ్యలు

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో స్టార్‌లింక్ సేవల ప్రాధాన్యంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం నేపథ్యంలో క్రుగ్‌మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్ సేవలను ఎప్పుడు? ఎలా? ఉపయోగించాలనే విషయంలో మస్క్ తీసుకునే నిర్ణయాలు యుద్ధంపై నేరుగా ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కీలక నిర్ణయాలు వ్యాపారవేత్తల చేతుల్లో కాకుండా ప్రభుత్వాల పరిధిలో ఉండాలని పేర్కొన్నారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత అక్కడి కమ్యూనికేషన్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో స్టార్‌లింక్ ద్వారా ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ కేంద్రాలకు ఇంటర్నెట్ సదుపాయం అందింది. ఆ తర్వాత ఉక్రెయిన్ సైన్యం డ్రోన్ల నిర్వహణకు, యుద్ధరంగంలో సమాచార మార్పిడికి ఈ వ్యవస్థను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో స్టార్‌లింక్ ఉక్రెయిన్ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది. అయితే, స్టార్‌లింక్‌ను ప్రమాదకర దాడుల కోసం ఉపయోగించడానికి అనుమతి లేదని మస్క్ వాదిస్తున్నారు. ఉక్రెయిన్ సైన్యం సేవా నిబంధనలను ఉల్లంఘించి దాడులకు ఉపయోగిస్తోందని ఆరోపించారు. పౌర అవసరాల కోసం అందించే స్టార్‌లింక్, సైనిక అవసరాల కోసం రూపొందించిన స్టార్‌షీల్డ్ వేర్వేరు సేవలని కూడా ఆయన స్పష్టం చేశారు. స్టార్‌షీల్డ్ వినియోగంపై అమెరికా ప్రభుత్వానిదే నియంత్రణ అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ సైన్యం స్టార్‌లింక్‌పై అధికంగా ఆధారపడటం ఆ దేశానికి బలంతో పాటు బలహీనతగా కూడా మారిందని క్రుగ్‌మన్ అభిప్రాయపడ్డారు. జాతీయ భద్రతకు కీలకమైన వ్యవస్థపై నిర్ణయాధికారం ఒక్క వ్యక్తి చేతుల్లో ఉండటం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని సూచించారు.

హైదరాబాద్‌లో హైడ్రా చర్యలు..

రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఉన్న పెద్ద చెరువు వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు. చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడే చర్యల్లో భాగంగా ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న ఓ భారీ షెడ్డును అధికారులు తొలగించారు. అధికారుల చర్యలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆస్తుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఏళ్లుగా తాము క్రమం తప్పకుండా పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే తాము హైకోర్టును ఆశ్రయించామని బాధితులు వివరించారు.ముందుగా చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ఆ తర్వాతే చట్టపరమైన తమ భూములపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలోనూ ఇదే చెరువు పరిధిలో కూల్చివేతలు చేపట్టి, కొంత భూమిని పునరుద్ధరణ పనుల కోసం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణకు ఐదు రోజుల వర్ష సూచన..

పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

దీని ప్రభావంతో ఈరోజు సాయంత్రం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలతో పాటు యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడతాయని అంచనా వేసింది.ముఖ్యంగా నవంబర్ 2, 3 తేదీల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నవంబర్ 2న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో, నవంబర్ 3న నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు మెరుపుల సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు సూచించారు.

ఇస్రో ప్రయోగం సక్సెస్..

శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు

మొదటిపేజీ తరువాయి

'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తుల నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం.ప్రస్తుతం ప్రయోగించిన ఎన్‌వీఎస్-03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దాని సేవలను మరింత విస్తృతం చేయనుంది. ఈ ఉపగ్రహంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావలంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తేని జైలు ఘటనపై సీఎం విజయ్ సీరియస్.. అధికారులకు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జైళ్లలో భద్రతను కట్టుదిట్టం చేయాలని, నిఘాను పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి విజయ్ ఉన్నతాధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. తేని జైలు సూపరింటెండెంట్ నాగేశ్వరన్‌ను అక్టోబర్ 30 నుంచి తదుపరి ఆదేశాలు జారీ చేసేంతవరకు సస్పెండ్ చేశారు. అదేవిధంగా మధురై సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌గా ఉన్న ఆర్. కృష్ణరాజ్‌ను సేలం సెంట్రల్ జైలుకు బదిలీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం విజయ్ హెచ్చరించారు.అక్టోబర్ 26న తేని జిల్లాలోని టెక్కంపట్టి సబ్-జైలులో ఈ ఘటన జరిగింది. వైద్యపరమైన అత్యవసర పరిస్థితిని సృష్టించిన ఖైదీలు, జైలు గార్డులపై దాడి చేసి, వారి నుంచి తాళాలు లాక్కుని పరారయ్యారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు, ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి పరారైన 17 మందినీ తిరిగి పట్టుకున్నారు.ఈ జైలు బ్రేక్ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా జైళ్ల భద్రతపై ప్రభుత్వం సమీక్ష ప్రారంభించింది. ఇప్పటికే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలపై 9 మంది జైలు సిబ్బందిని సస్పెండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు.

రాప్తాడు ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

బాధితురాలి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై జరిగిన అమానుష దాడి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలోనే ఓ ఉన్మాది రంపంతో బాలికపై దాడికి పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు. ఈ ఘటన తెలిసిన వెంటనే ఆయన అధికారులతో మాట్లాడారు.దాడిలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని, ఆమెకు అందుతున్న చికిత్స వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. ఈ అమానుష ఘటనకు పాల్పడిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఇంధన సరఫరాకు అంతరాయం కల్పించడాన్ని ఖండిస్తున్నాం : ఎస్ జైశంకర్

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న చమురు సంక్షోభం ఉత్పత్తిపరమైనది కాదని, అనిశ్చితి, అంతరాయాలు, భారీ ధరలు, లభ్యతలో సవాళ్లే అసలైన కారణమని జైశంకర్ అన్నారు. జీ20 దేశాల విదేశాంగ మంత్రులతో జరిగిన సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్కడే ఉండటం గమనార్హం. ఇరాన్ చమురు విక్రయాలపై అమెరికా ఆంక్షలు, పశ్చిమాసియా నుంచి ఇంధన సరఫరాకు అంతరాయం, రష్యా డీజిల్ అమ్మకాలపై అడ్డంకులు వంటి పరిణామాల వేళ జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అంతర్జాతీయ మార్కెట్ వ్యవహారాల్లో పరస్పర ఆధారిత సూత్రాన్ని తక్కువ అంచనా వేయకూడదని జైశంకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వంట అవసరాల కోసం భారత్‌కు నమ్మకమైన ఎల్‌పీజీ సరఫరాలు అవసరమన్నారు. ఆర్థిక వనరుల లభ్యతను విస్తృతం చేయడంతోపాటు, చిన్న మాడ్యులర్ రియాక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, జీవ ఇంధనాలను ప్రోత్సహించాలని జీ20 దేశాలకు పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కోవడంలో సైనిక చర్యలు ఎలాంటి ఫలితాలు ఇవ్వవని జైశంకర్ అన్నారు.సమస్యలను పరిష్కరించుకోవడానికి దౌత్యానికి అవకాశం ఇవ్వాలని జీ20 దేశాలకు సూచించారు. కీలక చమురు రవాణామార్గాల్లో నౌకలు, నావికులపై దాడులు ప్రస్తుతం తీవ్ర సమస్యగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. యూఎన్‌క్లోస్ (ఖచీజూూా) ఒప్పందం ప్రకారం నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, దాడులను నిలిపివేయడం అవసరమని చెప్పారు. ఈ దాడులవల్ల పరోక్షంగా ఇంధనం, ఆహారం, ఎరువుల లభ్యత ప్రమాదంలో పడుతున్నాయని జైశంకర్ అన్నారు.

దేశ దశని దిశని మార్చిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా వీక్షణం

భారతదేశ దశని దిశని మార్చిన ఉక్కు మహిళ దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద ఇందిరా గాంధీ కట్ట వద్ద ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికిపూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ దశని దిశని మార్చిన ఉక్కు మహిళ, పీడిత ప్రజల ఆశాజ్యోతి, పేద ప్రజల ఆరాధ దైవం ప్రతి పేద పేదవాడికి గూడును కల్పించిన ,మహానేత మన ప్రియతమ నేత ,భారత తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న, డాక్టర్, ఇందిరాగాంధీ కి, వర్ధంతి సందర్భంగా ఆమమహానేతకు దేశ ప్రజల తరపున ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, సయ్యద్ ఫారక్ అలీ, కౌన్సిలర్లు బీరప్ప, అంజలి రామాంజనేయులు, బాలరాజు,రాము, చిన్నయ్య, ఉషన్న, రామస్వామి, జగన్మోహన్ రెడ్డి, కృష్ణయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం డిమాండ్

అమరావతి : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)



నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోడపాటి సుబ్బారావు డిమాండ్ చేశారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు.ఇంట్లో నిద్రిస్తున్న సుబ్బారెడ్డిపై అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.దాడికి పాల్పడిన వారితో పాటు,దాడి చేయించిన వారిని కూడా గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడులతో జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం ఆందోళనకరమని వారు అన్నారు.జర్నలిస్టులపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు సహేతుకం కాదన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
3
www.prajaveekshanam.in

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బారాస జెండా ఎగరాలి..

మాజీ ఎమ్మెల్యేఆల



దేవరకద్ర, అక్టోబర్ 31 ప్రజా విక్షణం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బారస అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత కార్యకర్తలకు ఎంతైనా ఉన్నది అని అలాగే ఈ ఎన్నికల్లో జెండా ఎగరాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి, అన్నారు. శనివారము గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించినరు.దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర, కొకుంట్ల, చిన్నచింతకుంట మండలాలకు సంబంధించి హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల దేవరకద్ర ఇంచార్జ్ పల్లె రవి , ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ఇంచార్జ్లుపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు ప్రక్రియకు ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలనిఆయన సూచించారు.పట్టభద్రులైన పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుగా తమ ఓటు నమోదు చేసుకోవడంతో పాటు, గ్రామస్థాయిలో ఉన్న ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరు నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలనిఆయన పిలుపునిచ్చారు.గతంలో ఓటు నమోదు చేసుకున్న పట్టభద్రులు సైతం మరోసారి నూతనంగా నమోదు చేసుకునే లాఅవగాహన కల్పించాలని, ఫోన్ ద్వారా సంప్రదించి ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ శ్రేణులకుఆయన సూచించారు.గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనమే విజయం సాధించామని, మరోసారి సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలనిఆయన అన్నారు.దేవరకద్ర నియోజకవర్గంలో సుమారు 11 వేల మంది పట్టభద్రులు ఉన్నందున ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రాబోయే వారం రోజుల పాటు ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలనిఆయన కోరారు. అధికారం కోల్పోయినప్పటికీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించామని గుర్తుచేస్తూ, అదే పట్టుదల, ఐక్యత, పోరాట స్ఫూర్తితో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయం సాధించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జి రవి కోరారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు మాధవి యుగంధర్ రెడ్డి, రాధా కొండల్, పాండు, శ్రీకాంత్ యాదవ్,నరేందర్ రెడ్డి,కొండారెడ్డి, రవీందర్ రెడ్డి, రాము, బాలచందర్ గౌడ్, సత్యం సాగర్,బాలరాజు, రాధాకృష్ణ, రమేష్ గౌడ్, వేణుగోపాల్, అడ్డు, యాదయ్య, మోహన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు డ్రైనేజ్ నిర్మించట కొరకు సర్వే..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా విక్షణం

మున్సిపాలిటీలో 4 వార్డులోని వివిధ వాడలో అండర్ డ్రైనేజ్, అవసరమైన చోటరోడ్డు పనులు మరియు డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయడం కొరకై అధికారులు సర్వే చేశారు. సర్వే పూర్తి అయిన తర్వాత పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉమారాజు, వెంకటేశ్వర్ రెడ్డి, వాకిటి అంజి ,సర్వే అధికారులు మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.



వార్డు విభజనపై మూర్తి రక్షణ నగర్ ప్రజల అభ్యంతరం

250 ఓట్లను పాత వార్డులోనే కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్కు వినతి

బాపట్ల అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

బాపట్ల పట్టణంలో జరుగుతున్న వార్డుల పునర్విభజనపై మూర్తి రక్షణ నగర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత వార్డు నెం.9 (ప్రతిపాదిత వార్డు నెం.44) పరిధిలో ఉన్న మూర్తి రక్షణ నగర్కు చెందిన సుమారు 250 ఓట్లను పక్కనే ఉన్న చిల్లర గొల్లపాలెం వార్డులో కలపడం పట్ల వారు అభ్యంతరం తెలిపారు.ఒకే ప్రాంతానికి చెందిన ఓటర్లను వేరే వార్డులో కలపడం వల్ల ప్రజలకు పరిపాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న వార్డు పరిధిని యథాతథంగా కొనసాగిస్తూ, మూర్తి రక్షణ నగర్కు చెందిన సుమారు 250 ఓట్లను పాత వార్డులోనే ఉంచాలని కోరారు.ఈ మేరకు మూర్తి రక్షణ నగర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కలిసి బాపట్ల మున్సిపల్ కమిషనర్ను కలిసి లిఖితపూర్వకంగా అభ్యంతర అర్జీ సమర్పించారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సమస్యను పరిశీలించి తగిన విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.



బాపట్ల మున్సిపాలిటీలో నిరాశలో కౌన్సిలర్ ఆశావాహులు...

నేటికీ కొనసాగుతున్న అభ్యంతరాల పరంపర

బాపట్ల : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

బాపట్ల మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన ప్రక్రియ ఆశావాహులకు తీవ్ర నిరాశను మిగుల్చుతోంది.అన్ని పార్టీలకు చెందిన వార్డు కౌన్సిలర్ అభ్యర్థిత్వ ఆశావహులు తమ రాజకీయ భవిష్యత్తుపై అనేక ఆశలు పెట్టుకోగా, పునర్విభజన తీరు వారి అంచనాలను తలకిందులు చేసింది.కొద్దో గొప్పో మిగిలిన ఆశలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారా పూర్తిగా ఆవిరైపోతాయని ఆశావాహులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వార్డులు మారుతుండటంతో వారు ఆందోళన చెందుతున్నారు.వార్డుల పునర్విభజనకు సంబంధించి స్థానికులు మరియు నాయకుల నుంచి వ్యక్తమవుతున్న అభ్యంతరాల పరంపర నేటికీ కొనసాగుతూనే ఉంది. ?ఎన్నికల ఏర్పాట్లు మరియు ప్రక్రియలో నెలకొన్న ఈ అనిశ్చితిని తొలగించేందుకు, మున్సిపల్ అధికారులు వార్డులు మరియు రిజర్వేషన్ల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసి స్పష్టత ఇవ్వాలని ఆశావాహులు కోరుతున్నారు.



శ్రీధర వేలేరు సమగ్ర అభివృద్ధి మన అందరి బాధ్యత!

కాంగ్రెస్ పార్టీ కుక్కునూరు మండలం, శ్రీధర వేలేరు ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పసుపులేటి సత్యనారాయణ

కుక్కునూరు మండలం 31 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని మన ప్రియమైన శ్రీధర వేలేరు గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపించడానికి, గ్రామ ప్రజల ప్రతి చిన్న సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడానికి నేను నిరంతరం శ్రమిస్తాను. ఈ ఎన్నికల్లో మీ సేవకుడిగా బరిలో నిలిచిన నాకు మీ నుండి లభిస్తున్న అపూర్వ స్పందన, ఆదరాభిమానాలు చూస్తుంటే నాకు మరింత బాధ్యత పెరిగింది. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పేద ప్రజల సంక్షేమం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నన్ను మీరంతా ఆశీర్వదించవలసిందిగా కోరుచున్నాను.మన గ్రామంలోని ప్రతి వీధిలోనూ మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడం మరియు పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత పెద్దపీట వేయడం



జరుగుతుంది.అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రాజకీయాలకు అతీతంగా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పూర్తిగా అందేలా చూసే సంపూర్ణ బాధ్యత నేను తీసుకుంటాను.మన గ్రామ యువత ఉపాధి అవకాశాలు పొందేలా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, క్రీడా రంగానికి పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తాను.కేవలం ఎన్నికలప్పుడే కాకుండా, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నిజాయితీ గల నాయకత్వంగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని మాటిస్తున్నాను.కావున, శ్రీధర వేలేరు ఎంపీటీసీ పరిధిలోని ప్రతీ ఒక్క ఓటరు దేవుళ్లకు... అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మరియు ఉత్సాహవంతులైన యువతీ యువకులకు నా హృదయపూర్వక విజ్ఞప్తి. రాబోయే ఎన్నికలలో మన గ్రామం యొక్క బంగారు భవిష్యత్తు కోసం, మరింత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగడం కోసం మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరుతున్నాను.

ఎన్నికల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం

ఎన్నికల హ్యాండ్బుక్, మున్సిపల్ మాన్యువల్ లా బుక్ అందజేసిన కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు సూచించారు. ఎన్నికల విధివిధానాలు, నియమ నిబంధనలపై ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.తాడేపల్లిగూడెం పురపాలక సంఘం కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఎన్నికల అధికారులతో ఆయన అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు.ఎన్నికల అధికారులకు ఎన్నికల హ్యాండ్బుక్తో పాటు మున్సిపల్ మాన్యువల్ లా బుక్ను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం. ఏసుబాబు మాట్లాడుతూఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీ బాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు మేనేజర్ నాగరాజు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

వేటపాలెం మండల అభివృద్ధికి కృషి చేస్తా

-జడ్పీటీసీ నవతరం పార్టీ అభ్యర్థి వెంకట ప్రకాష్ బాబు

వేటపాలెం (బాపట్ల) : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)



బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని జడ్పీటీసీ నవతరం పార్టీ అభ్యర్థి దామర్ల వెంకట ప్రకాష్ బాబు తెలిపారు.రాబోయే జడ్పీటీసీ ఎన్నికల్లో తనకు కేటాయించిన కొబ్బరికాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.తనను జడ్పీటీసీ గా గెలిపిస్తే గ్రామాల్లో రహదారులు,డ్రైనేజీ,తాగునీరు,పారిశుద్ధ్యం వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానన్నారు.జడ్పీ నిధులు,ప్రభుత్వ అభివృద్ధి పథకాల ద్వారా గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.వేటపాలెం మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెంకట ప్రకాష్ బాబు పేర్కొన్నారు.చేనేత కార్మికులు,బీడీ కార్మికులు,మత్స్యకారులు,జీడి కార్మికులు,బీసీ,బడుగు,బలహీన వర్గాల ప్రజలు,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలు ఓట్లు వేసి తనను గెలిపించాలని కోరారు.

ఏఐటియుసీ తోనే కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం

- నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి
- వేతన చట్టం ప్రకారం రూ.26 వేల వేతనం అమలు చేయాలి
- కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ పోరాటం
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ వేడుకలు
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

బాపట్ల : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)



కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆవిర్భవించిందని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తుందన్నారు. శనివారం బాపట్ల పట్టణంలో పలు చోట్ల ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక వర్గాల సమస్యలు పరిష్కారం జరిగాయని ఎంతో చరిత్ర కలిగిన ఏఐటీయూసీ ని ముందుకు తీసుకెళ్లాల్సిన భాధ్యత మనపై ఉందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ ఉక్కు పోరాటం ఏఐటీయూసీ ఆధ్వర్యంలోనే జరిగిందని ఈ పరిశ్రమ ఏర్పాటులో 32మంది కార్మికులు అసువులు బాసరని అన్నారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుంటే విశాఖ పట్టణంలోనీ అన్ని కార్మిక సంస్థలు ప్రయివేటీకరణ వ్యతిరేఖంగా పోరాడుతున్నాయని కేంద్రం నేడు దిగొచ్చే పరిస్థితి వచ్చిందని అన్నారు.గతంలో పన్నెండు గంటల పనిదినాలు వుండేదని ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే పనిగంటలు ఎనిమిది గంటలకు కుదించారని అన్నారు.ఏఐటియుసీ పోరాట ఫలితంగా కార్మిక చట్టాలను రూపొందించారని కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని అన్నారు.నేడు కార్మికుల హక్కుల కోసం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చెయ్యాలని ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని అన్నారు. దేశంలో ఎర్రజెండా లేకుండా హక్కులు సాధించుకున్న కార్మిక పోరాటం లేదని ఎర్ర జెండతోనే కార్మిక హక్కులు సాధ్యమని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు ఏఐటీయూసీ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతతోనే కార్మికుల హక్కులను సాధించుకోగలమని అధికార పార్టీలు కార్మికుల హక్కులను కాలరాసేందుకు కార్మికులను విభజిస్తారని కార్మికులు మేడే రోజు మాత్రమే ఎర్ర జెండా పట్టుకోవడం మనిషి కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం జరపాలని అన్నారు. అనంతరం బాపట్ల కర్లపాలెం చీరాల గేటు సెంటర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం,చీరాల గడియార స్తంభం సెంటర్లో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, ఎఐటియుసి సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ఎర్రటవాళ్ళ ముఠా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా వీక్షణం

ఓటు చోరీకి వ్యతిరేకంగా.. చలో ఢిల్లీ రాంలీలా మార్చ్ కు ఎమ్మెల్యే జియంఆర్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులుపెద్ద ఎత్తున ఢిల్లీకి బయలుదేరిన రు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటు చోరీని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే నినాదంతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహిస్తున్న "చలో ఢిల్లీ -- రామ్‌లీలా మార్చ్" కార్యక్రమంలో పాల్గొనేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీ బయలుదేరి వెళ్లిన దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర నాయకులు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జై కాంగ్రెస్, జై జియంఆర్ నినాదాలతో హోరెత్తించిన కాంగ్రెస్ శ్రేణులు.



ఘనంగా బొల్లారంలో భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

పటాన్ చెరు : అక్టోబర్ 31(ప్రజా వీక్షణం)

భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను బొల్లారం డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, స్థానిక బాలాజీ నగర్ వాసుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు.ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఓడుదోడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు.భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానిగా భాద్యతలు స్వీకరించినా మహిళా ఇందిరాగాంధి అని గుర్తు చేసారు.ఇందిరాగాంధీ ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ఎన్నో విప్లవాత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. భారతదేశ ప్రధానిమంత్రిగా రెండుసార్లు భాద్యతలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిడు, సుదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, సందీప్ రెడ్డి, ఆదర్శ్,యువరాజ్, నగేష్, రాకేష్, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.



ఉక్కు సంకల్పానికి ప్రతీక సర్దార్ పటేల్.. అడవుల పరిరక్షణలోనూ అదే స్ఫూర్తి..



..సిర్పూర్ రేంజ్‌లో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు....

సిర్పూర్, కాగజ్ నగర్ ప్రతినిధి :అక్టోబర్ 31 ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ రేంజ్ లో భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని సిర్పూర్ రేంజ్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్దార్ పటేల్ దేశ సమైక్యత కోసం చేసిన అపూర్వ సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళు లర్పించారు. దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రదర్శించిన అచంచల సంకల్పం, ధైర్యం, నాయకత్వ స్ఫూర్తిని అటవీశాఖ సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా ఉక్కు సంకల్పంతో పనిచేయాలని సిబ్బంది ప్రతినబూనారు. అనంతరం నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్‌తో పాటు సిర్పూర్ రేంజ్‌కు చెందిన అటవీశాఖ సిబ్బంది మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొని జాతీయ సమైక్యత, దేశభక్తి, అటవీ సంరక్షణపై తమ నిబద్ధతను చాటారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ ఓబిసి నాయకులు..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా వీక్షణం

ఓటు చోరీకి వ్యతిరేకంగా.. చలో ఢిల్లీ రాంలీలా మార్చ్ కు శనివారం కాంగ్రెస్ నాయకులుపెద్ద ఎత్తున ఢిల్లీకి బయలుదేరిన రు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఓటు చోరీని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే నినాదంతో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహిస్తున్న "చలో ఢిల్లీ -- రామ్‌లీలా మార్చ్" కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఓ బి సి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఢిల్లీ బయలుదేరి వెళ్లిన దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర నాయకులు. ఈ సందర్భంగా జై కాంగ్రెస్, జై నినాదాలతో హోరెత్తించిన కాంగ్రెస్ శ్రేణులు. వెళ్లిన వారిలో రాష్ట్ర పిసిసి ఓబీసీ వైస్ చైర్మన్ రాజమూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
5
www.prajaveekshanam.in

మునిసిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

డ్వామా పీడీ విజయలక్ష్మి





బాపట్ల : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని డ్వామా పీడీ విజయలక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీలలో త్వరలో జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియపై లెక్కింపు సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మున్సిపల్ చైర్ పర్సన్ కు, వార్డు సభ్యులకు వేర్వేరుగా ఓట్ల లెక్కింపు జరుగుతుందని డ్వామా పీడీ చెప్పారు. ఎన్నికల అధికారి కేటాయించిన టేబుళ్ల వద్దనే సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాల్సి ఉందన్నారు. క్రమశిక్షణతో మెలగాలని సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే వరకు ఎన్నికల అధికారి కేటాయించిన విధుల్లోనే ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వచ్చే ఆయా పార్టీలకు చెందిన ఏజెంట్ల వివరాలు సేకరించాలన్నారు. ఎన్నికల అధికారి జారీచేసిన ధృవీకరణ పత్రాలు ఉంటేనే ముందస్తుగా లోపలకు అనుమతించాలన్నారు. గోప్యతను అనుసరించాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభ దశలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలను రెండుగా విభజించుకోవాలని ఆమె చెప్పారు. అన్ని వార్డులకు సంబంధించిన ఓట్లను ఒక పెట్టెలో వేసి మిలితం చేయాలన్నారు. తదుపరి అర్హత ఉన్న ఓట్లు, అర్హత లేని బ్యాలెట్ పత్రాలను వేరు చేయాలన్నారు. తదుపరి మునిసిపల్ చైర్ పర్సన్ కు సంబంధించిన 25 బ్యాలెట్ పత్రాలను ఒక ఒక కట్టగా విడదీయాలన్నారు. అలా కట్టిన 40 కట్టలను ఒక్క టేబుల్ కి కేటాయించాల్సి ఉందన్నారు. ఒక టేబుల్ కి ఒక రౌండ్ లో ఒక వెయ్యి ఓట్ల చొప్పున లెక్కించటానికి సిద్ధం చేసుకోవాలన్నారు. ఇదే పద్ధతిలో ఓట్ల లెక్కింపు కేంద్రంలోని అన్ని టేబుల్స్ ప్రారంభం కావాలని సూచించారు. అలాగే కౌన్సిలర్ అభ్యర్థులకు సంబంధించిన 50 ఓట్ల(బ్యాలెట్ పత్రాలు) చొప్పున లెక్కించటానికి కట్టలు కట్టాలన్నారు. లెక్కింపు ప్రక్రియపై సందేహాలు ఉంటే ముందస్తుగా శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకోవాలన్నారు. పొరపాట్లు చేయవద్దు, సమస్యలు ఉత్పన్నం గాకుండా మరింత అప్రమత్తతో విధులు నిర్వహించాలని చెప్పారు. వివిధ సందేహాలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ఇన్చార్జి అధికారి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..

-సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన..

-ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ పాలన : నీలం మధు ముదిరాజ్..

పటాన్ చెరు : అక్టోబర్ 31(ప్రజా వీక్షణం)

తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని చిట్కుల్ లోని ఆయన నివాసంలో, దేశ ప్రజలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.



డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌కు ఘన వీడ్కోలు

పదవీ విరమణ సందర్భంగా శాలువా, జ్ఞాపికతో సత్కారం

పటాన్‌చెరు, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా శనివారం ఆయనకు ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు.బొల్లారం డివిజన్ పారిశుధ్య బృందం ఆధ్వర్యంలో వార్డు ఇన్‌చార్జ్ వినోద్ కుమార్ ప్రదీప్ కుమార్‌కు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి సత్కరించారు. అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో ప్రజలకు అందించిన సేవలు, పారిశుధ్య నిర్వహణలో ఆయన చూపిన చొరవను ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహులు, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, బిల్ కలెక్టర్లు నయీమ్, స్నేహ, దినేష్, ప్రదీప్, టి. రఘు, అలీతో పాటు బొల్లారం డివిజన్ పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో

వెలుగుచూసిన అక్రమ ఫెర్టిలిటీ దందా....






- బేగంపేట పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) సిబ్బంది సంయుక్తంగాదాడులు.వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది
- యువతుల ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.....
- నిర్వాకురాలిగా అనుమానిస్తున్న ఓ మహిళను అదుపులో తీసుకొని ప్రశ్నిస్తున్నపోలీసులు.....ప్రకాశం నగర్ లో కలకలం

బోయిన్ పల్లి: అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఫెర్టిలిటీ దందా పై బేగంపేట పోలీసులు, ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి వివిధ రాష్ట్రాలకు చెందిన పది మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. నిర్వహకు రాలిగా అనుమానిస్తున్న ఓ మహిళను సైతం పోలీసులు అదుపులో తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అందిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాష్ నగర్ లోని నజ్రాన్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటూ అక్రమంగా యువతుల అండాలను సేకరించి సమీప సంతాన సాఫల్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నారనే సమాచారంతో బేగంపేట పోలీసులు ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా నజ్రాన్ అపార్ట్మెంట్ పై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా భవనంలోని కింది అంతస్తులో నివాసం ఉంటున్న పలువురు యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత కొంతకాలంగా ఈ భవనంలో బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 8 నుండి 10 మంది అమ్మాయిలు నివాసం ఉంటున్నట్లు స్థానికులు తెలిపారు. గురువారం రెండు గంటల సమయంలో బేగంపేట పోలీసులతోపాటు ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి యువతులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. గత సంవత్సర కాలంగా అమీ నీతా గర్ల్స్ హాస్టల్ పేరిట ఈ వ్యవహారం నడుస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. యువతులకు సంబంధించిన అండాలను సరఫరా చేస్తున్నారనే విషయంపై పూర్తిస్థాయిలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మల్కాజ్ గిరి సీపీ బడుగుల సుమతి ఆదేశాల మేరకు సంతాన సాఫల్య కేంద్రాలకు పురుషుల వీర్యకణాలను మహిళల అండాలను సరఫరా చేస్తున్నారనే సమాచారంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బేగంపేటలో మహిళల వసతిగృహం అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని అన్ని కోణాలలో ప్రశ్నిస్తున్నారు. గర్భం దాల్చడం కోసం మహిళల,యువతుల అండాలను విక్రయిస్తున్నారన్న సమాచారంతో ప్రకాష్ నగర్ లో ఉన్న అపార్ట్మెంట్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ ఘటనపై బేగంపేట పోలీసులు ఓ మహిళలను నిర్వాహకురాలిగా భావించి అదుపులోకి తీసుకొని అన్ని కోణాలలో విచారిస్తున్నారు. ఆ మహిళ ఈ యువతులతో ఈ రకమైన వ్యవహారం ఏదైనా నడిపించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.బేగంపేట ప్రకాశం నగర్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన 10 మంది యువతుల ను అదుపులోకి తీసుకున్న పోలీసులు. నిర్వాకురాలిగా అనుమానిస్తున్న ఓ మహిళను అదుపులో తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు. ప్రకాశ్ నగర్ లో కలకలం. నగరంలో తీవ్ర కలకలం రేపింది. ప్రకాష్‌నగర్ ప్రాంతంలో అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యవహారంపై బేగంపేట పోలీసులు, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) సిబ్బంది సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. నివాస గృహాల మధ్య నడుస్తున్న ఈ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా మహిళల అండాలను, పురుషుల వీర్యకణాలను సేకరించి, నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకాష్‌నగర్‌లోని ఒక నివాస భవనంలో 'అమినీతా గర్ల్స్ హాస్టల్' పేరిట ఈ చీకటి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇతర రాష్ట్రాలైన బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశాల నుంచి నిరుపేద యువతులను నగరానికి రప్పించి, ఒక అద్దె ఇంట్లో ఉంచి వారి నుంచి బలవంతంగా లేదా ప్రలోభపెట్టి అండాలను సేకరిస్తున్నారని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇక్కడ ఉంటున్న దాదాపు 8 నుంచి 10 మంది యువతులను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. వీరి నుంచి సేకరించిన అండాలను, అలాగే సేకరించిన వీర్యకణాలను సమీపంలోని ఫెర్టిలిటీ సెంటర్లకు భారీ మొత్తాలకు విక్రయిస్తున్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ దందాలో ఒక మహిళ ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తూ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సదరు మహిళతో పాటు కేంద్రంలో పట్టుబడిన పలువురు సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకుని తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ సేకరణ ప్రక్రియల వెనుక ఏయే ఆసుపత్రులు, ప్రముఖ ఫెర్టిలిటీ కేంద్రాల హస్తం ఉందనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న ఈ ముఠా మూలాలను ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు కొనసాగిస్తున్నాయి.



చీరాల శ్రీనివాస రెడ్డిని సన్మానించిన తిరువీధుల శంకర ప్రసాద్

కర్లపాలెం : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

శనివారం కర్లపాలెం మండలం ఎట్రా వారి పాలెం లో వారి స్వగృహంలో కలసిన కర్లపాలెం ఎం.పీ.పీ అభ్యర్థి చీరాల శ్రీనివాసరెడ్డిని టీడిపి రాష్ట్ర నాయకులు మరియు యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్,కర్లపాలెం మండల బీజేపీ అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి నా టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ కరీముల్లా లు కాబోయే కర్లపాలెం మండల పరిషత్ అధ్యక్షులు చీరాల శ్రీనివాస రెడ్డి ని కలసి అడ్వాన్స్‌డ్ గా శాలువా,పుష్పగుచ్ఛంతో సన్మానించారు.రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అలంకరించాలని అన్నారు. అదేవిధంగా కర్లపాలెం మండలం చింతయపాలెం ఎంపీటీసీ అభ్యర్థి కోనేటి సుందరమ్మ ని కలిసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా కాలనీ పెద్దలతో మాట్లాడి జనసేన బిజెపి టిడిపి బలపరిచిన జనసేన అభ్యర్థి కోనేటి సుందరమ్మ ని భారీ మెజారిటీతో గెలిపించి అఖండ మెజార్టీ రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
6
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రజా వీక్షణం)

ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పెంటపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. కూటమి నాయకులతో కలిసి అలంపురం, రావిపాడు, చింతపల్లి, కోరుమిల్లి, వల్లూరుపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకుంటూ ప్రచారాన్ని ముందుకు సాగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ప్రజాస్వామ్యానికి సరికొత్త అర్థం..

సామాన్యుడి గడపలో టీడీపీ అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావు!

- ఇస్త్రీ పెట్టె పట్టుకుని శ్రమజీవులకు సెల్యూట్ చేసిన వైనం..
- టీ.నరసాపురం రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న వినూత్న ప్రచారం

టీ.నరసాపురం అక్టోబర్ 31(ప్రజా వీక్షణం)

రాజకీయ నాయకులు అంటే తెల్లని దుస్తులు, కండువాలు వేసుకుని, లగ్జరీ కార్లలో తిరుగుతూ, మైకుల్లో ఉపన్యాసాలు దంచేయడం మాత్రమే మనకు తెలుసు. కానీ, ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలంటే కేవలం హోదా సరిపోదని, వారి చెమట చుక్కను గౌరవించినప్పుడే నిజమైన నాయకుడవుతాడని నిరూపిస్తున్నారు కొందరు క్షేత్రస్థాయి నేతలు. సరిగ్గా ఇదే కోవకు చెందిన ఒక అరుదైన, ఆసక్తికరమైన ఘట్టం ఏలూరు జిల్లాలోని టీ.నరసాపురం మండలంలో ఆవిష్కృతమైంది.

ఎన్నికల బరిలో నిలిచి ఓట్ల కోసం తిరగడం వేరు.. ప్రజల దైనందిన జీవితంలో ఒక భాగమై వారి ఆప్యాయతలను గెలుచుకోవడం వేరు. ఈ రెండింటి మధ్య ఉన్న తేటతెల్లమైన వ్యత్యాసాన్ని చూపుతూ, ప్రజల మనిషిగా పేరు తెచ్చుకుంటున్నారు టీ.నరసాపురం మండల ఎంపీటీసీ-2 స్థానం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావు. ఆయన చేపట్టిన వినూత్న ప్రచార శైలి ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పరిశీలకులను సైతం విస్మయానికి గురిచేస్తోంది.ప్రస్తుత డిజిటల్ యుగంలోనూ ఎన్నికల ప్రచారం అంటే కేవలం సోషల్ మీడియా పోస్టులు, భారీ బహిరంగ సభలకే పరిమితమైపోతున్న తరుణంలో.. శీలం వెంకటేశ్వరరావు మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నారు. మండలంలోని ఎంపీటీసీ-2 స్థానం నుండి కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేసినప్పటి నుండి ఆయన ప్రజలతో మమేకమవ్వడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.ఇంటింటి ప్రచారంలో భాగంగా కేవలం కరపత్రాలు పంచడానికే పరిమితం కాకుండా.. ఆ ప్రాంతంలోని చిన్న దుకాణాలు, దినసరి కూలీలు, వీధి వ్యాపారుల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. వారి



కష్టనష్టాలను స్వయంగా తెలుసుకుంటూ సాగుతున్న ఆయన తీరు ఓటర్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది.ఇదిలా ఉండగా, రీసెంట్‌గా శీలం వెంకటేశ్వరరావు తన కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ.నరసాపురం మండలంలోని పలు వీధుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార హోరులో భాగంగా మార్గమధ్యలో ఉన్న ఒక చిన్న లాండ్రీ దుకాణం వద్ద ఆయన ఆగాక అసలు మలుపు తిరిగింది.ఎటువంటి మొహమాటం లేకుండా, సాధారణ నాయకుడిలా ఆ దుకాణంలోకి అడుగుపెట్టిన వెంకటేశ్వరరావు.. అక్కడి ఇస్త్రీ పెట్టెను చూసి క్షణం కూడా ఆలోచించలేదు. నేరుగా దానిని తన చేతిలోకి తీసుకుని, బట్టలు మడతపెట్టి ఇస్త్రీ చేయడం ప్రారంభించారు.రాష్ట్ర స్థాయిలో, మండల స్థాయిలో గుర్తింపు ఉన్న ఒక ఎంపీటీసీ అభ్యర్థి స్వయంగా తన షాపులో బట్టలు ఇస్త్రీ చేస్తుండటం చూసి ఆ లాండ్రీ దుకాణదారుడు ఒక్కసారిగా నివ్వెరపోయాడు. మాటలు రాక ఆనందంతో పులకించిపోయాడు.ఈ అనూహ్య దృశ్యాన్ని చూసిన చుట్టుపక్కల చూసిన ప్రజలు, స్థానికులకు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. "ఇలాంటి నాయకుడిని మేము ఎప్పుడూ చూడలేదు" అంటూ కొనియాడారు.అలాగే నాయకుడు ముందుండి నడిస్తేనే కార్యకర్తలకు కొండంత బలం వస్తుంది. అభ్యర్థి శీలం వెంకటేశ్వరరావు సామాన్య జనంతో కలిసిపోయి, శ్రామిక వృత్తులను గౌరవిస్తున్న తీరు చూసి ఆయన వెంట ఉన్న కూటమి నాయకులు,శ్రేణుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది. "ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు, ప్రతి ఒక్కరిని ఆదరించే శీలం వెంకటేశ్వరరావును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి" అంటూ కూటమి నాయకులు పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయాల్లో ప్రచారం అంటే కేవలం ఓట్ల వేటగా మారిపోయిన తరుణంలో.. శీలం వెంకటేశ్వరరావు చేసిన ఈ పని రాజకీయాల్లో ఓ సరికొత్త ట్రెండ్‌కు తెరతీసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హోదాలను పక్కన పెట్టి సామాన్యుడితో కలిసిపోయే నాయకత్వ లక్షణాలే ఎన్నికల్లో నిజమైన విజయాన్ని తేవడమే కాకుండా, ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని ఇస్తాయని ఈ సంఘటన మరోసారి నిరూపించింది.మొత్తానికి, టీ.నరసాపురం రాజకీయాల్లో 'ఇస్త్రీ పెట్టె' ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షించిన శీలం వెంకటేశ్వరరావు.. రాబోయే ఎన్నికల్లో తన సత్తా ఏంటో చాటేందుకు సిద్ధమవుతున్నారు!

లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల అభివృద్ధే లక్ష్యం.

-కూటమి ఎంపీటీసీ అభ్యర్థిగా కట్టుకోరి ముత్తమ్మ..

-గెలిపించాలని ఉమ్మినేని విక్రమ్ గర్మిడి.సురేష్ విజ్ఞప్తి

నందిగామ, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలోని లింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల ఉమ్మడి ఎంపీటీసీ స్థానానికి కూటమి బలపరిచిన అభ్యర్థిగా కట్టుకోరి ముత్తమ్మ పోటీ చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆమె ఎన్నికల బరిలో నిలిచారు.కట్టుకోరి ముత్తమ్మ అభ్యర్థిత్వానికి మద్దతుగా ఉమ్మినేని విక్రమ్ గర్మిడి .సురేష్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహిస్తూ ఆమె విజయానికి కృషి చేస్తున్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అభ్యర్థి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతలింగాలపాడు, తక్కెళ్లపాడు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత సీసీ రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అభ్యర్థి భావిస్తున్నట్లు తెలిపారు.గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి బలపరిచిన ఎంపీటీసీ అభ్యర్థి కట్టుకోరి ముత్తమ్మకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఉమ్మినేని విక్రమ్. గర్మిడి.సురేష్, కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలి: సీపీఐ నేత జి. కృష్ణ

- నవంబర్ 13న బాలానగర్‌లో వికలాంగుల హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

బాలానగర్ : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

వికలాంగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని, వారికి ఆర్థికంగా అండగా నిలవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ కోరారు. వికలాంగులు ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.జి.ఎల్.ఆర్.ఏ. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి మండలం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీనగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు



ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడంతో పాటు, ఆర్థిక భరోసా, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా తగిన సహకారం అందించాలని సూచించారు. సమాజంలో వికలాంగులకు సమాన హక్కులు, గౌరవం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.జి.ఎల్.ఆర్.ఏ. సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 13వ తేదీన బాలానగర్ డివిజన్‌లో వికలాంగుల సమస్యలు, హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ద్వారా వికలాంగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కావున బాలానగర్ డివిజన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని వికలాంగులందరూ ఈ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జి. కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వాలంటీర్లు మల్లేష్ చంద్ర, ఉమారాణి, కె. మనోహరి, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల అభివృద్ధికి కూటమి కృషి.. ఇంటింటా ప్రచారంలో పసుపులేటి గోపి.

-మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం..

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో అభివృద్ధి పనులు

కంచికచర్ల, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

కంచికచర్ల పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కూటమి బలపరిచిన జనసేన పార్టీ 4వ సెగ్మెంట్ అభ్యర్థి పసుపులేటి గోపి గడపగడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా కంచికచర్ల పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక



చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 2014--19 కాలంలో మోడల్ కాలనీలో ప్రారంభించిన మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు అనంతరం నిలిచిపోయాయని, ప్రస్తుతం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృషితో కూటమి ప్రభుత్వ హయాంలో రూ.4.71 కోట్ల నిధులు మంజూరైనట్లు వివరించారు.రానున్న ఏడాది కాలంలో మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీ, హనుమాన్ పేటతో పాటు కంచికచర్ల పట్టణంలోని అన్ని ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం కల్పించేలా ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు నన్నపనేని నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమా కిషోర్, బాణావతు సైదులు, ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌తో పాటు తెలుగుదేశం,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
7
www.prajaveekshanam.in

భారీ మెజారిటీతో విజయం సాధిస్తా: సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జడ్పీటీసీ అభ్యర్థి తెల్లం రమేష్ ధీమా





-ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం: సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జడ్పీటీసీ అభ్యర్థి తెల్లం రమేష్

- "పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి.. ప్రజల సేవయే ముఖ్యం" అంటున్నా జడ్పీటీసీ అభ్యర్థి తెల్లం రమేష్

బుట్టాయిగూడెం, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని పోలవరం నియోజకవర్గ పరిధిలోని బుట్టాయిగూడెం మండల జడ్పీటీసీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ రాజకీయ సమీకరణాలను మారుస్తూ దూసుకెళ్తోంది. ఆ పార్టీ తరఫున జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన యువ నాయకుడు తెల్లం రమేష్ చేపట్టిన ఎన్నికల ప్రచారం మండలంలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రామాల్లో ఆయనకు ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే, ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఘన విజయం సాధించడం తథ్యమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజల మధ్యే నా ప్రయాణం ..

బుట్టాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన తెల్లం రమేష్.. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి తెల్లం రమేష్ మాట్లాడుతూ.. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని తేల్చిచెప్పారు. "రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి. అవన్నీ తాత్కాలికం. కానీ, ప్రజల గుండెల్లో నిలిచిపోయే ప్రజాసేవ శాశ్వతం" అని ఆయన ఉద్ఘాటించారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల మధ్యే జీవిస్తున్న తనను గెలిపించాలని ఆయన కోరారు.

పాలక వర్గాల వైఫల్యాలపై నిలదీత..

ఇప్పటివరకు అధికారంలో ఉన్న నాయకులు గిరిజన, మారుమూల ప్రాంతాల అభివృద్ధిని విస్మరించారని తెల్లం రమేష్ మండిపడ్డారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, సాగునీరు, తాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం వంటి కనీస వసతులు కూడా నోచుకోని ఎన్నో గ్రామాలు బుట్టాయిగూడెం మండలంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని పాలకులకు ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ విధానాలే దైవరక్ష..

పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ దశాబ్దాలుగా పోరాటాలు చేస్తోందని తెల్లం రమేష్ గుర్తుచేశారు. తాను గెలిచినా, ఓడినా నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికై అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో తగరం బాబురావు బి శ్యాం బాబు గోవింద్ రాజ్ కే పోతిరెడ్డి కే నాగేశ్వరరావు కే ప్రతాప్ రమేష్ అలాగే సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు యువకులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అభ్యర్థి తెల్లం రమేష్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి, పార్టీ కత్తెర గుర్తుకు ఓటు వేసి అఖండ విజయంతో తెల్లం రమేష్ ని గెలిపించాలని ప్రజలను కోరారు.

నీటి ఎద్దడిని జయించి..

ఫామ్‌పాండ్ స్ఫూర్తితో ఆయిల్ పామ్‌లో లాభాలు గడిస్తున్న గొల్ల శ్రీనివాసులు..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని జినుగురాల గ్రామానికి చెందిన రైతు గొల్ల శ్రీనివాసులు ఆయిల్ పామ్ సాగులో ఆదర్శంగా నిలిచారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఆయన తన అధునాతన వ్యవసాయ పద్ధతులతో మంచి లాభాలను ఆర్జిస్తూ ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.
విజేతగా నిలిచిన శ్రీనివాసులు ప్రయాణం..సాగు వివరాలు.. శ్రీనివాసులు సెప్టెంబర్ 2022లో 4 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. నాటినప్పటి నుండి క్రమం తప్పకుండా పాలుపంచుకుంటూ తోటను అద్భుతంగా కాపాడుకుంటున్నారు.ఎల్‌నినో సవాల్ – సమర్థవంతమైన నిర్వహణ:జూన్ 2026 నుండి మహబూబ్ నగర్ జిల్లాలో వర్షాలు లేక తీవ్రమైన ఎల్‌నినో పరిస్థితులు, వడగాలులు ఏర్పడ్డాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ఆయన తక్షణ ప్రణాళిక వేసుకున్నారు.ఫామ్‌పాండ్ ఉ రెండు బోర్‌వెల్స్:
తన పొలంలో ఒక ఫామ్‌పాండ్ వ్యవసాయ గుంటను) ఏర్పాటు చేసుకున్నారు. దీనికి రెండు బోర్‌వెల్స్‌ను అనుసంధానించి, భూగర్భ జలాలను ఫామ్‌పాండ్‌లోకి చేర్చి నీటిని నిల్వ చేశారు.డ్రిప్ ఇరిగేషన్ ఉ ఫర్టిగేషన్ ఫామ్‌పాండ్‌లో నిల్వ చేసిన నీటిని డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) మరియు ఫర్టిగేషన్ (ఎరువుల యాజమాన్యం) ద్వారా ప్రతి మొక్కకూ క్రమం తప్పకుండా అందించారు. దీనివల్ల ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ మొక్కలకు ఎలాంటి తేమ లోపం రాలేదు.సాధించిన ఆర్థిక లాభాలు (సాగు విజయాలుగత ఒక సంవత్సరం (8-7.2025) నుండి ఈ తోట ద్వారా క్రమం తప్పకుండా తాజా ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం ప్రారంభమైంది:
మొత్తం పెట్టుబడి: రూ. 2.5 లక్షలు సాధించిన దిగుబడి 24 మెట్రిక్ టన్నులు
సగటు మార్కెట్ ధర (టన్నుకు): రూ. 18,000/- స్థూల రాబడి రూ. 5.25 లక్షలు
నికర లాభం రూ. 2.75 లక్షలు ష్టకాలంలోనూ నీటి వనరులను సరిగ్గా సద్వినియోగం చేసుకుని, శాస్త్రీయ పద్ధతిలో బిందు సేద్యం చేయడం వల్ల శ్రీనివాసులు గారు ఎల్‌నినో కష్టాలను ఎదుర్కొని నికరంగా రూ. 2.75 లక్షల లాభం సాధించి తోటి రైతులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.





జనసేనలో పెను దుమారం:

వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయిన టి. నర్సాపురం జనసేన మండలాధ్యక్షుడు అడపా నాగరాజుపై తక్షణమే వేటు వేయాలి!

- పార్టీ సిద్ధాంతాలను తాకట్టు పెట్టి వెన్నుపోటు పొడుస్తున్న అడపా నాగరాజు

- కూటమి పెద్దలకే తెలియకుండా చీకటి ఒప్పందాలు.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన సీనియర్ నాయకులు సీహెచ్ నవీన్

- సాక్ష్యాధారాలతో సహా హైకమాండ్ ముందు బండారం బట్టబయలు చేస్తామంటూ సంచలన హెచ్చరిక



టి. నర్సాపురం అక్టోబర్ 31(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని టి. నర్సాపురం మండల జనసేన పార్టీ రాజకీయాల్లో ఒక్కసారిగా పెను భూకంపం రేగింది.జనసేన పార్టీని అంటిపెట్టుకుని, సైనికులా కష్టపడాల్సిన టి. నర్సాపురం మండల పార్టీ అధ్యక్షుడు అయినా అడపా నాగరాజు స్వయంగా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయి, జనసేన పార్టీకి తీరని ద్రోహం చేస్తున్నాడంటూ జనసేన పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ నవీన్ నిప్పులు చెరిగారు.జనసేన పార్టీ పరువును బజారుకీడుస్తున్న అడపా నాగరాజు వ్యవహారశైలిపై నవీన్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా, కూటమి విజయాలను దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్న అడపా నాగరాజుపై హైకమాండ్ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి.

టి. నర్సాపురంలో నడుస్తున్న చీకటి రాజకీయాలు ఇవే :

ఎంపీటీసీ అభ్యర్థి ఎంపికలో వెన్నుపోటు: కూటమి సమక్షంలో ఎంపీటీసీ అభ్యర్థి ఎంపిక ప్రక్రియ జరిగితే.. ఆ నిర్ణయాలను, కూటమి ధర్మాన్ని పూర్తిగా తుంగలో తొక్కి, వైఎస్సార్సీపీ నాయకులతో అడపా నాగరాజు రహస్య చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నారని సీహెచ్ నవీన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. కూటమి గెలుపునకు అడ్డుపడుతూ ప్రత్యర్థులకు ఆయన లబ్ధి చేకూరుస్తున్నారని మండిపడ్డారు.

కూటమి పెద్దలకే తెలియకుండా ఏకపక్ష ద్రోహం:

స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, శ్రీరామ్ మూర్తి, నాయుడు రామకృష్ణ గౌడ్ వంటి ముఖ్య కూటమి నాయకులకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా, ఎవరికీ తెలియకుండా అడపా నాగరాజు వైఎస్సార్సీపీ పార్టీకి పూర్తిగా అమ్ముడుపోయి వ్యవహరిస్తున్నాడని నవీన్ ధ్వజమెత్తారు. కూటమిలోని పార్టీల మధ్య చిచ్చుపెట్టేలా ఆయన చర్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అర్ధరాత్రి 12గంటలకు చేసిన అరాచకాలు అందరికి తెలుసు:

అర్ధరాత్రి 12 గంటల సమయంలో టి. నర్సాపురం మండలంలో ఏం కూల్చారో.. ఆ అక్రమాల వెనుక ఎవరి హస్తం ఉందో? ఏ చీకటి ఒప్పందాలు జరిగాయో? అనే విషయాలన్నీ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కు, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు పూర్తిగా తెలుసని నవీన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

స్వతంత్రుల ముసుగులో వైఎస్సార్సీపీకి పరోక్ష ప్రచారం:

అధికారికంగా కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యతలో ఉండాల్సిన మండల అధ్యక్షుడే.. స్వయంగా రంగంలోకి దిగి స్వతంత్ర అభ్యర్థులకు ఓట్లు వేయాలంటూ ప్రచారాలు నిర్వహించడం హాస్యాస్పదమని, ఇది పూర్తిగా వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయి నందువల్లే జరుగుతోందని నవీన్ దుయ్యబట్టారు. "అన్ని సాక్ష్యాలున్నాయి.. బట్టబయలు చేస్తాం!" అడపా నాగరాజు అక్రమాలకు, ఆయన చేసిన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలు తమ వద్ద పక్కాగా ఉన్నాయని సీహెచ్ నవీన్ స్పష్టం చేశారు. ఈ విషయాలన్నీ మండలంలోని ప్రముఖ నాయకులు కరాటం సాయి, గడ్డం మనుగు రవికుమార్, గోవిందరావు, పోల్నాటి బాబ్జి తదితర కూటమి, జనసేన నాయకులందరికీ క్షుణ్ణంగా తెలుసని ఆయన గుర్తుచేశారు. అవసరమైతే ఆ సాక్ష్యాలన్నింటినీ నేరుగా పార్టీ పెద్దల ముందుంచి, అడపా నాగరాజు బండారాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. జనసేన పార్టీ లో అడపా నాగరాజుని కొనసాగించడం క్షమించరాని నేరం! ఇలాంటి పనికిమాలిన వ్యక్తిని మండల అధ్యక్షుడిగా కొనసాగించడం వల్ల జనసేన పార్టీ సిద్ధాంతాలకు, కూటమి ధర్మానికి తీవ్ర భంగం కలుగుతోందని నవీన్ ఆవేదన వ్యక్తం చేశారు. అసలు మండల పార్టీ అధ్యక్షుడిగా అడపా నాగరాజును ఉంచడానికి జనసేన పార్టీలో ఎ ఒక్కరూ కూడా ఒప్పుకోవటం లేదని (అంగీకరించడం లేదని), పార్టీ శ్రేణుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. వెంటనే హైకమాండ్ స్పందించి అడపా నాగరాజును జనసేన పార్టీ నుంచి పూర్తిగా నిషేధించాలని, పార్టీ పదవుల నుంచి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జనసేన శ్రేణుల ఆగ్రహాన్ని, తీవ్ర పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని సీహెచ్ నవీన్ హెచ్చరించారు.

కోసినిలో విద్యుత్ సమస్యలకు చెక్.....

ప్రజా బాటలో అధికారుల పర్యటన.. 15 కేవీ సామర్థ్యంతో రెండు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు....

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి : అక్టోబర్ 31 (ప్రజా విక్షణం న్యూస్)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం
కోసిని గ్రామంలోని ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా కోసిని గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పర్యటించి గ్రామస్థుల విద్యుత్ సమస్యలను పరిశీలించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా 15 కేవీ సామర్థ్యంతో రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గ్రామస్థులు ఎదుర్కొంటున్న విద్యుత్ ఇబ్బందులను అధికారులు స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజా బాట కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఈ టెక్నికల్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ వి. సుధాకర్, ఏఈ రాంప్రసాద్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ వసాకే పుల్లబాయి, వార్డు మెంబర్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు రామయ్య, శ్రీను, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS

01 ఆదివారం నవంబర్ 2026

8

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

చిన్న నరసింహ ఆకాంక్షనే

తెలంగాణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారు..

-తెలంగాణ రాష్ట్రం ఏం కోల్పోయిందో ప్రజలకు అర్థమైంది...

-కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష....

-కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని కోరుకుంటూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేసిన యువకుడు చిన్న నరసింహను సన్మానించి,అభినందించిన

-దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి....

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండల పరిధిలోని గురకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేశాడు.పాదయాత్ర పూర్తి చేసుకోని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకొని వచ్చిన చిన్న నరసింహను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ప్రత్యేకంగా శనివారం అభినందించారు.కేసీఆర్ మీద ప్రేమతో,ఆయన పాలన మళ్ళీ కోరుకుంటూ కాలి నడకన వెళ్లాలనే సంకల్పం గొప్పదని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అభిమానం వెల్లువెత్తుతున్నదనీ .ఆయన తిరిగి సీఎం కావాలనే ఆకాంక్ష రోజురోజుకూ అందరిలోనూ బలపడుతున్నదన్నారు.చిన్న నరసింహ ఆకాంక్ష నిజమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని.మళ్ళీ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు పి ఆర్ టి యు రాజీలేని పోరాటం..

ఆత్మీయ సన్మాన సభ లో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా బాధ్యులు





దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజావిక్షణం

ఉపాధ్యాయ డిమాండ్ల సాధనకు పి ఆర్ టి యు టి ఎస్ రాజీ లేని పోరాటం చేస్తుందని మహబూబ్ నగర్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు జి.మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వి.బుచ్చా రెడ్డి లు ఉద్ఘాటించారు. పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండవ సారి ఘన విజయం సాధించిన తదుపరి తొలిసారిగా దేవరకద్ర మండల పర్యటనకు వచ్చిన జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు బుచ్చా రెడ్డిలను పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ ల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ ఉపాధ్యాయ సంఘంగా గుర్తింపు పొందిన పి ఆర్ టి యు ఉపాధ్యాయ సమస్యల సాధనకు అలుపెరగని కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పి ఆర్ సి సాధన... సి పి ఎస్ రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణయే ప్రధాన డిమాశీద్లుగా పి ఆర్ టి యు టి ఎస్ ఉద్యమిస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనయే లక్ష్యంగా పి ఆర్ టి యు పనిచేస్తుశీదని అన్నారు. పి ఆర్ టి యు చెప్పింది చేస్తుంది...చేసింది చెప్తుందని అన్నారు. అందుకు గత పి ఆర్ సి లో 30 శాతం ఫిట్ మెంట్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నోటిఫికేషన్ ను సాధించిన ఘనత పి ఆర్ టి యు కు మాత్రమే దక్కుతుందని అన్నారు.ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి ఆకర్షనీయమైన ఫిట్ మెంట్ తో పి ఆర్ సి ని సాధిస్తామని ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సి పి ఎస్ ను రద్దు చేసేంత వరకు పి ఆర్ టి యు పోరాటం చేస్తుందని అన్నారు. ఉపాధ్యాయుల హక్కులను పరిరక్షించేది ఒక్క పి ఆర్ టి యు కు మాత్రమే సాధ్యమవుతుశీదని అన్నారు. కాగా అంతకు ముందు జడ్పీ హెచ్ ఎస్ కోయిల్ సాగర్ లో జరిగిన ఉద్యోగ విరమణ సభలో రామకృష్ణా రెడ్డి కవిత దంపతులను ఘనంగా సన్మానించి అభినందించారు. పాల్గొని సందర్భంగా వై. వి. రావు, అరుణ దేవి దంపతులను ఘనంగా సన్మానించారు. కాగా జిల్లా బాధ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కోయిల్ సాగర్ జి హెచ్ యం కె.రమేష్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్రశేఖర్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు ప్రవీణ్ కుమార్,అబ్దుల్ ఖాదర్, సుందర్,మాధురి, గణేష్, కె.మురళీధర్, పురేందర్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, సుదర్శన్, రాఘవేంద్ర స్వామి, అనంత రెడ్డి, రుషి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం మండలంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విస్తృత ప్రచారం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి తాడేపల్లిగూడెం మండలంలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగాలని సూచించారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల మద్దతు, ఆశీర్వాదాలతో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం

- ప్రభుత్వ భూముల పరిరక్షణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రభుత్వం కీలక అడుగులు

- హైడ్రా చర్యలు అభినందనీయం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి: కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్

బాలానగర్ : అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, ఇతర ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకోవడం, ప్రజా ఆస్తులను కాపాడటం లక్ష్యంగా హైడ్రా ద్వారా చేపడుతున్న చర్యలు అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటం అంటే కేవలం భూములను పరిరక్షించడం మాత్రమే కాదని, భవిష్యత్ తరాల హక్కులను, నగర పర్యావరణాన్ని, ప్రజల ఆస్తులను కాపాడటమని మదన్ మోహన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగపడకుండా వాటిని ప్రజల అవసరాలకు వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులపై విచారణ జరగాలి మియాపూర్ భూముల వివాదం నేపథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు, భూముల బదలాయింపులు, ప్రభుత్వ భూములకు సంబంధించిన వివాదాస్పద నిర్ణయాలపై సమగ్ర విచారణ జరిపించాలని మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూముల కేటాయింపులు, బదలాయింపులు, భూ లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాలన్నింటినీ పరిశీలించాలని కోరారు. ఆయా భూములకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, రెవెన్యూ రికార్డులు, కేటాయింపు పత్రాలు, ఇతర అధికారిక దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా భూముల కేటాయింపులు జరిగి ఉంటే, వాటి వెనుక ఉన్న బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడానికి అక్రమ పద్ధతులు, తప్పుడు రికార్డులు లేదా అధికారుల నిర్లక్ష్యం కారణమై ఉంటే వాటిపై పూర్తిస్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా తమ అధికారాలను దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలితే, వారు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టాలని అన్నారు. ప్రజా సంపద పరిరక్షణ విషయంలో రాజకీయ ఒత్తిళ్లకు, పలుకుబడికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.



- ప్రజా సంపద పరిరక్షణే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

గతంలో ప్రభుత్వ భూములకు సంబంధించి జరిగిన అక్రమాలు, అవకతవకలను వెలికితీయడంతో పాటు ఆక్రమణలకు గురైన భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేయాలని మదన్ మోహన్ కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..తెలంగాణ ప్రజల ఆస్తులు ఎవరి వ్యక్తిగత సంపద కాదని, అవి రాష్ట్ర ప్రజల హక్కు, భవిష్యత్తు తరాలకు చెందాల్సిన విలువైన సంపద అని మదన్ మోహన్ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కాపాడటం, గతంలో జరిగిన భూ వ్యవహారాల్లోని నిజానిజాలను వెలికితీయడం, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
www.prajaveekshanam.in


కివ్వాకలో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం.. ఉప్పెనలా కదిలిన జనసంద్రం!

- ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకున్న జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి, ఎంపీటీసీ అభ్యర్థి కుంజ భద్రం

- గ్రామాభివృద్ధే మా ధ్యేయం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమంటూ జోరు ప్రచారం

కుక్కునూరు, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం):

కుక్కునూరు మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. మండలంలోని ప్రముఖ గ్రామమైన కివ్వాకలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం అత్యంత వైభవంగా, హోరాహోరీగా సాగింది. గ్రామంలో అడుగుపెట్టిన కూటమి అభ్యర్థులకు స్థానిక ప్రజలు, వృద్ధులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. వీధులన్నీ కూటమి శ్రేణుల నినాదాలతో, జెండాల కోలాహలంతో మార్మోగిపోయాయి. జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి మరియు ఎంపీటీసీ అభ్యర్థి కుంజ భద్రం లు ఉదయం నుంచే ప్రచార రంగంలోకి దిగారు. గ్రామ ప్రముఖులు, కూటమి నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి వారు కివ్వాక గ్రామంలోని ప్రతి వీధిలోనూ, ప్రతి గడపకూ తిరిగారు. దారి పొడవునా



ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు అందరితోనూ మమేకమై ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కొరతపై ప్రజలతో నేరుగా మాట్లాడి వివరాలు సేకరించారు.

ప్రచారంలో భాగంగా అభ్యర్థులు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఘనమైన హామీలు ఇచ్చారు. "ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన వెంటనే కివ్వాక గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ సహకారంతో గ్రామానికి మరింత అభివృద్ధి నిధులు తీసుకొచ్చి ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. కివ్వాకలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం ఒక పండగను తలపించింది. కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత మరియు అభిమానులు భారీ సంఖ్యలో కదలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు మండల స్థాయి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

బాలిక హత్య ఘటన అత్యంత బాధాకరం

బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి.డాక్టర్ జ్ఞాన సుందరి, నేషనల్ చైర్‌పర్సన్

విజయవాడ అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం)



అనంతపురం జిల్లా రాప్తాడు గ్రామంలో పదో తరగతి చదువుతున్న బాలికపై జరిగిన దారుణ ఘటన అత్యంత బాధాకరమని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ చైర్‌పర్సన్ డాక్టర్ జ్ఞాన సుందరి ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకూ సమాజం ఎటువైపు వెళ్తోందో అర్థం కాని పరిస్థితి నెలకొందని, మహిళలు, బాలికలకు రక్షణ కరువవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థినిపై ఇంతటి క్రూరమైన దాడికి పాల్పడిన నిందితుడిపై ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఆర్థిక పరిహారం అందించి, ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. మహిళలు, బాలికలపై హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, భవిష్యత్తులో ఇటువంటి దారుణాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

వేలేరుపాడులో తీవ్ర ఉద్రిక్తత:

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ అభ్యర్థుల తొలగింపుపై భగ్గుమన్న నేతలు



- ఇది ముమ్మాటికీ అధికార పార్టీ రాజకీయ కుట్రనే: ఎస్.కె. గౌస్ ధ్వజం

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై న్యాయపోరాటం చేస్తామని

హెచ్చరిక

మేడేపల్లి, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం):

నవంబర్ 5న జరగనున్న వేలేరుపాడు మండల పరిషత్ ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను అక్రమంగా పోటీ నుండి తొలగించారని ఆరోపిస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించింది. శుక్రవారం మేడేపల్లిలో జరిగిన ఈ సమావేశంలో మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్.కె. గౌస్, మేడేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి చిచ్చడి జ్యోతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కవులూరి సత్తిరాజు, మాస్ లైన్ జిల్లా నాయకులు సిరికొండ రామారావు పాల్గొని మాట్లాడారు. వారి ఆరోపణల ప్రకారం.. మాస్ లైన్ పార్టీ తరపున మేడేపల్లి ఎంపీటీసీగా చిచ్చడి జ్యోతి, రామవరం నుండి కారం కావ్య, నార్లవరం నుండి కరటం రత్తమ్మ అక్టోబర్ 21, 22 తేదీలలో నామినేషన్లు వేశారు. నామినేషన్ల తర్వాత 24, 25, 26 తేదీలలో ఎటువంటి స్క్రూటినీ అభ్యంతరాలు, అప్పీళ్లు లేవని, 27న ఎన్నికల అధికారులు కత్తెర గుర్తులు కేటాయించి, ఫారం-9లో పేర్లు ప్రకటించి, మైక్ పర్మిషన్ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే అక్టోబర్ 29న సీపీఐ పార్టీ జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ గారికి ఇచ్చిన పిటిషన్ పై, అధికార పార్టీ రాజకీయ ఒత్తిడితో వేలేరుపాడు ఆర్వో శేఖర్ ద్వారా తమ అభ్యర్థులను పోటీ నుండి తొలగించినట్లు ప్రకటించారని ఆరోపించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని, 2006 పంచాయతీరాజ్ ఎన్నికల నిబంధనల ప్రకారం ఫారం-9 ఇచ్చిన తర్వాత అభ్యర్థులను రద్దు చేసే అధికారం ఆర్వోకు లేదని పేర్కొన్నారు. ఈ అవకాశవాద రాజకీయ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని, తమ ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని, గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన అధికారులను శిక్షించాలని, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు గడ్డాల ముత్యాలరావు, మేడేపల్లి మాజీ సర్పంచ్ కట్టం రాంబాబు, ధర్మయ్య, పోతయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుంజ శ్రీరాములు, మహేశ్వరరావు, రామకృష్ణ, చక్రి, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

వెడ్మ రాము సేవలు చిరస్మరణీయం..

39వ వర్ధంతి సందర్భంగా స్మారక స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటీడీఏ పీఓ మంద మకరందు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలో గిరిజన నాయకుడు వెడ్మ రాము సేవలు చిరస్మరణీయమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. మండలంలోని ఎద్దులపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన వెడ్మ రాము 39వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని స్మారక స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. గ్రామానికి చేరుకున్న పీఓకు గిరిజనులు తమ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పీఓ గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను గుర్తుచేశారు. ఆదివాసీల అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన పీఓ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పీఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు జవీ కాలనీలో హోరెత్తిన వైసీపీ ప్రచారం..

-ఎంపీటీసీ -1 అభ్యర్థి గా రావు వినోద్‌కు నీరాజనం పలికిన ప్రజలు.. ఘన విజయం ఖాయమంటూ ధీమా!

-'గడప గడపకూ' సాగుతున్న ప్రచారంలో ప్రజా సమస్యల అన్వేషణ.. అభివృద్ధే ధ్యేయమన్న అభ్యర్థి

కుక్కునూరు, అక్టోబర్ 31 (ప్రజా వీక్షణం):

స్థానిక ఎన్నికల పోరు వేడెక్కిన తరుణంలో, కుక్కునూరు మండల కేంద్రంలోని ప్రతిష్టాత్మక సీఎం (సీఎం) కాలనీలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం అంబరాన్ని తాకింది. ఎంపీటీసీ -1 అభ్యర్థి గా రావు వినోద్ చేపట్టిన జోరు ప్రచారానికి కాలనీ ప్రజల నుంచి ఊహించని రీతిలో అపూర్వ స్పందన లభిస్తోంది. స్థానికుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఈ ఎన్నికల్లో ఆయన విజయం లాంఛనమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రజల మన్ననలు పొందుతున్న రావు వినోద్ ప్రచారం ప్రజల ఆశీర్వాదాలు, నిస్వార్థ మద్దతుతో తన గెలుపు ఖాయమన్న పూర్తి ధీమాతో రావు వినోద్ అడుగులు ముందుకు వేస్తున్నారు. కేవలం పైపై ప్రచారానికే పరిమితం కాకుండా.. కాలనీలోని ప్రతీ ఒక్క ఇంటి గడపకూ ఆయన స్వయంగా వెళ్తున్నారు. ఇళ్లలోని పెద్దలు, యువకులు, మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకుంటున్నారు. తాము అధికారంలోకి రాగానే కాలనీలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తానని ఆయన ప్రజలకు ఘనంగా హామీ ఇస్తున్నారు. ఈ వినూత్న ప్రచార శైలికి కాలనీవాసుల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. కదిలివచ్చిన నాయకులు.. హోరెత్తిన నినాదాలు



రావు వినోద్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు సైతం రంగంలోకి దిగారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి, ప్రముఖ నాయకులు నాయుడు కృష్ణంరాజు, వేల్పుల రవి, సలీం పాషా, వేల్పుల శ్రీను, కరీముల్లా, పడాల సాయిరాం, చీనిని సాయి, ముత్యాల పండు, పీ. వెంకన్నబాబు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీరందరూ కలిసి కాలనీ వీధుల్లో తిరుగుతూ వైఎస్సార్‌సీపీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించారు. రావు వినోద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహంతో కుక్కునూరు సీఎం కాలనీలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.



GENERAL NEWS
01 ఆదివారం నవంబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

భారతదేశ ఐక్యతలో భాగస్వాములం అవుదాం...

జిల్లా కలెక్టర్ కె.హరిత

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారతదేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సర్దార్ వల్లభ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న భాషలు, విభిన్న సంస్కృతులు కలిగి ఉన్న దేశమని, ప్రతి ఒక్కరూ దేశ సమగ్రత, ఐక్యతకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. దేశ భద్రతను కాపాడేందుకు, అంతర్గత భద్రతను రక్షించేందుకు ప్రజలందరూ కలిసి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



భారత రత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 31(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లో ఎన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఇండియన్ ఉక్కు మనిషి మరియు ఉప ప్రధాని, భారత రత్న శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల నుండి బస్టాండ్ వరకు విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ యువత శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవను గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని, వారి సాహసం వల్ల అఖండ భారతం పూర్తి స్వాతంత్రం పొందడం జరిగింది అని, వారి ధైర్య సాహసాలను యువత అంది పుచ్చుకోవాలని ఉద్బోధించారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత వివిధ రాజుల పాలనలో ఉన్న దాదాపు 560 సంస్థానాలను ఇండియా లో విలీనం చేసిన ఘనత శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికే దక్కుతుందని గుజరాత్ లో ప్రపంచం లోనే అతి పెద్దదైన వారి 597 ఫీట్స్ విగ్రహం నెలకొల్పడం జరిగిందని గుర్తు చేశారు. కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్దన్ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు శారద, రాజేశ్వర్, డా.దేవేందర్ రెడ్డి, వెంకటేశం, కృష్ణవేణి, డా టీ మాజీ, సంతోష్, వీరేశం నాన్ టీచింగ్ స్టాఫ్ శ్రీ సత్యనారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుంచి 30 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు

-- జిల్లా ఎస్పీ డి.జానకి..

-శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ యాక్ట్ అమలు..

-ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదు..

దేవరకద్ర అక్టోబర్ 31 ప్రజా విక్షణం

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని 2026 నవంబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు నెల రోజుల పాటు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, తెలిపారు.ఈ సందర్భంగా శనివారము ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ప్రజా శాంతికి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సమయంలో సంబంధిత పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించే కార్యక్రమాలకు అనుమతి ఉండదని తెలిపారు.



చరిత్ర తిరగరాసేలా కూటమి అభ్యర్థులని గెలిపించాలి:

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగంలిపిలుపు





- టీడీపీ జడ్పీటీసి అభ్యర్థిగా కూరపాటి సుజాత, జనసేన ఎంపీటీసి-2 అభ్యర్థిగా కలపాల సీతారాముడు గెలుపే లక్ష్యంగా సాలిగూడెం గ్రామం లో గడప గడప ప్రచారాలు
- ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రమిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు వీరేశలింగం

టీ నర్సాపురం అక్టోబర్ 31(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లాలోని టీ నర్సాపురం మండలం తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలోని సాలిగూడెం గ్రామం ఇప్పుడు రాజకీయ ప్రచారంతో హోరెత్తిపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో భాగంగా తెలుగుదేశం, జనసేన కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూటమి నాయకులు భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సాలిగూడెం గ్రామంలో నిర్వహించిన 'గడప గడపకూ ప్రచారం' అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతమైంది. వీరేశలింగం ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన మరియు ప్రచార హోరు: ఈ ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగం ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి తరఫున బరిలో నిలిచిన అభ్యర్థుల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించి, ప్రజలకు పరిచయం చేశారు.జడ్పీటీసి అభ్యర్థిగా : తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధిష్టానం బలపరిచిన సమర్థురాలైన నాయకురాలు కూరపాటి సుజాత పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎంపీటీసి-2 అభ్యర్థిగా : జనసేన పార్టీ తరఫున యువ నాయకుడు కలపాల సీతారాముడు బరిలో నిలిచినట్లు స్పష్టం చేశారు.ఈ ఇద్దరు అభ్యర్థులు కూటమి తరఫున సమన్వయంతో ముందుకు వెళ్తున్నారని, గ్రామాభివృద్ధే ధ్యేయంగా వీరు పనిచేస్తారని వీరేశలింగం తెలిపారు.

అభివృద్ధే కూటమి ధ్యేయం: సాలిగూడెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతున్న తరుణంలో, స్థానిక స్థాయిలోనూ పూర్తి స్థాయి అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు అత్యంత కీలకమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లేది స్థానిక ప్రజాప్రతినిధులేనని, కాబట్టి ప్రజలంతా ఏకమై కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాలిగూడెంను అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యతను తాము తీసుకుంటామని నాయకులు భరోసా ఇచ్చారు.చరిత్ర తిరగరాసేలా భారీ మెజారిటీతో గెలిపించాలని వీరేశలింగం పిలుపు: ప్రచారంలో పాల్గొన్న ప్రజలు, మహిళలు, యువకులు కూటమి నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు వీరేశలింగం మాట్లాడుతూ.. సాలిగూడెం ఓటర్లు అందరూ అత్యంత చైతన్యంతో వ్యవహరించి, జడ్పీటీసి అభ్యర్థి కూరపాటి సుజాతకు మరియు ఎంపీటీసి-2 అభ్యర్థి కలపాల సీతారాముడికి భారీ సంఖ్యలో ఓట్లు వేసి చరిత్ర తిరగరాసేలా భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న ప్రముఖులు :ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సాలిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు అలాగే కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉమ్మడి జెండాలతో, నినాదాలతో సాలిగూడెం గ్రామం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. ప్రచారం విజయవంతం కావడంతో కూటమి శ్రేణుల్లో జోష్ మరింత పెరిగింది.

ఉలవల రామకృష్ణ అకస్మిక మృతి పట్ల పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి





-గుండెపోటుతో గౌడు సంఘ యువ నేత మృతి
- జీలుగుమిల్లిలో విషాదం
- బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు
- కూటమి ప్రభుత్వం మరియు పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా

జీలుగుమిల్లి, అక్టోబర్ 31:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని జీలుగుమిల్లి మండలానికి చెందిన గౌడు సంఘ ప్రముఖులు, సమాజంలో ఎంతో చురుగ్గా తిరిగే ఉలవల ముత్యం ప్రియపుత్రుడు ఉలవల రామకృష్ణ అకస్మికంగా గుండెపోటు గురై మృతి చెందడం ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని, అంతులేని ఆవేదనను నింపింది. ఈ హఠాన్మరణ వార్త తెలుసుకున్న వెంటనే పోలవరం శాసనసభ్యులు (ఎమ్మెల్యే) చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒక యువకుడు, మంచి వ్యక్తి అకస్మికంగా కనుమరుగవ్వడాన్ని ఆయన తీవ్రంగా కలచివేశారు.ఈ దుర్వార్త తెలిసిన వెంటనే ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా జీలుగుమిల్లిలోని ఉలవల రామకృష్ణ నివాసానికి విచ్చేశారు. అక్కడ విగతజీవిగా పడి ఉన్న రామకృష్ణ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణ అకాల మృతిని జీర్ణించుకోలేక గుండెలవిసేలా రోదిస్తున్న ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులను ఎమ్మెల్యే స్వయంగా ఓదార్చారు. వారిని ఆప్యాయంగా పరామర్శించి, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బాధిత కుటుంబానికి భరోసానిస్తూ.. ఈ విషాద సమయంలో రామకృష్ణ కుటుంబాన్ని వ్యక్తిగతంగానూ, అలాగే ప్రభుత్వపరంగానూ అన్ని విధాలుగా పూర్తి అండగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి, అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఈ క్లిష్ట పరిస్థితిలో ప్రభుత్వం ఎప్పుడూ ఆ కుటుంబానికి తోడుగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆయన కుటుంబాన్ని భగవంతుడు శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సంతాప కార్యక్రమంలో మరియు అంతిమ వీడ్కోలు కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, చిర్రి కృష్ణయ్య, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, రూపా సత్యనారాయణ, కూరం వెంకటేష్, రాయి సుబ్బారావు, చిర్రి వెంకటేశ్వరరావు, ఉలవల శివ తదితర కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని రామకృష్ణ భౌతికకాయానికి నివాళులర్పించారు. రామకృష్ణ మృతి పట్ల మండల ప్రజలు, గౌడు సంఘ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

01 ఆదివారం నవంబర్ 2026

II

www.prajaveekshanam.in

భారత మహిళా క్రికెట్‌కు 50 ఏళ్లు..
నాటి కష్టాలను గుర్తుచేసుకున్న శుభాంగి కులకర్ణి



-ఆ రోజుల్లో సొంత ఖర్చులతో రైళ్లలో ప్రయాణించి ఆడేవాళ్లమని వెల్లడి

-బీసీసీఐతో విలీనం తర్వాతే మహిళా క్రికెట్ దశ మారిందన్న శుభాంగి

-నేటి తరానికి అందుతున్న సౌకర్యాలు, డబ్ల్యూపీఎల్‌పై హర్షం

-గతేడాది ప్రపంచకప్ గెలవడం తమ కల నెరవేరిన క్షణమని వ్యాఖ్య

భారత మహిళా క్రికెట్ చరిత్రలో శనివారం ఒక సువర్ణాధ్యాయం. సరిగ్గా 50 ఏళ్ల క్రితం, 1976 అక్టోబర్ 31న, భారత మహిళల జట్టు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో వెస్టిండీస్‌తో తమ మొట్టమొదటి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఆ చారిత్రక మ్యాచ్‌లో భాగమైన మాజీ కెప్టెన్, లెజెండరీ స్పిన్నర్ శుభాంగి కులకర్ణి, ఈ స్వర్ణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆనాటి జ్ఞాపకాలను 'బీసీసీఐ.టీవీ'తో పంచుకున్నారు."ఆ రోజు డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నాం. మాలో చాలామంది 17-18 ఏళ్ల వయసున్న కాలేజీ అమ్మాయిలమే. అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నామన్న ఆనందం మాటల్లో చెప్పలేనిది" అని శుభాంగి గుర్తుచేసుకున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన ఆమె, ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే 48 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించారు.అయితే, ఆ ప్రయాణం పూలపాన్పు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని ఆమె తెలిపారు. "అప్పట్లో క్రికెట్ ఆడటానికి ఇంట్లో అనుమతి తీసుకోవడమే పెద్ద సవాల్. గాయాలవుతాయని, ఎండలో ఆడితే నల్లబడిపోతామని తల్లిదండ్రులు భయపడేవారు. దేశవాళీ టోర్నీలకు సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని, కొన్నిసార్లు రిజర్వేషన్ లేని రైలు బోగీల్లో ప్రయాణించేవాళ్లం" అని ఆనాటి కష్టాలను వివరించారు.మహిళా క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏఐ) కార్యదర్శిగా, 2006లో దానిని బీసీసీఐలో విలీనం చేయడంలో శుభాంగి కీలక పాత్ర పోషించారు. శరద్ పవార్ సహకారంతో జరిగిన ఈ విలీనమే మహిళా క్రికెట్ దశను మార్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. "ఆ విలీనం తర్వాతే అమ్మాయిలకు మెరుగైన సౌకర్యాలు అందడం మొదలైంది. నాటి మా కష్టాలతో పోలిస్తే, నేటి తరానికి బీసీసీఐ అద్భుతమైన వసతులు కల్పిస్తోంది. ఫైవ్-స్టార్ హోటళ్లలో బస, విమాన ప్రయాణాలు, టాప్-క్లాస్ గ్రౌండ్స్ చూస్తుంటే గర్వంగా ఉంది" అని ఆమె అన్నారు. ముఖ్యంగా సమాన మ్యాచ్ ఫీజులు, సెంట్రల్ కాంట్రాక్టులు, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రాకతో క్రీడాకారుల భవిష్యత్తుకు పూర్తి భరోసా లభించిందని హర్షం వ్యక్తం చేశారు.గతేడాది భారత జట్టు తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలవడం తమలాంటి మాజీ క్రీడాకారుల కల నెరవేరిన క్షణమని శుభాంగి ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027లో తొలిసారిగా మహిళల ఛాంపియన్స్ ట్రోఫీకి భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సరైన నిర్ణయమని, ఇది మహిళా క్రికెట్ అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఐదో టీ20కి దినేశ్ కార్తీక్ కొత్త ప్లాన్..
సంజూ, వైభవ్ ఇద్దరికీ చోటు!

-వైభవ్ కోసం సంజూను తప్పించొద్దన్న కార్తీక్

-అభిషేక్‌కు విశ్రాంతినివ్వాలని సూచన

-అక్షర్‌ను కొనసాగించాలని అభిప్రాయం

-అర్ష్‌దీప్‌కు బ్రేక్ ఇవ్వొచ్చని సూచన

-మయాంక్, ప్రిన్స్‌కు అవకాశం కల్పించాలని సలహా



న్యూజిలాండ్‌తో ఐదో టీ20లో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పించేందుకు సంజూ శాంసన్‌ను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ సూచించాడు. వైభవ్‌ను ఆడించాలనుకుంటే అభిషేక్ శర్మకు విశ్రాంతినివ్వాలని అభిప్రాయపడ్డాడు. సిరీస్‌ను భారత్ ఇప్పటికే కైవసం చేసుకున్న నేపథ్యంలో ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ జట్టులో మార్పులు చేయవచ్చని పేర్కొన్నాడు.క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ కార్తీక్ ఈ సూచన చేశాడు. "వైభవ్ ఆడాలని అందరూ కోరుకుంటున్నారు. అతడికి అవకాశం ఇవ్వాలంటే అభిషేక్‌కు విశ్రాంతి ఇవ్వాలి. వైభవ్ గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ సంజూనే ఎందుకు తప్పించాలి? అభిషేక్‌కు కూడా విశ్రాంతి ఇవ్వొచ్చు. ఇక్కడ కీలకమైన విషయం విశ్రాంతి మాత్రమే" అని కార్తీక్ అన్నాడు.బౌలింగ్ విభాగంలోనూ మార్పులు చేయాలని కార్తీక్ సూచించాడు. అక్షర్ పటేల్‌ను కొనసాగిస్తూ అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతినివ్వవచ్చని చెప్పాడు. అతడి స్థానంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం కల్పించవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశారని, పరిస్థితులను బట్టి అదనపు స్పిన్నర్‌ను పరీక్షించవచ్చని పేర్కొన్నాడు.గాయంతో ఇషాన్ కిషన్ రెండు, మూడో టీ20లకు దూరం కావడంతో వైభవ్‌కు జట్టులో చోటు దక్కింది. మూడో మ్యాచ్‌లో 19 బంతుల్లో 45 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇషాన్ కోలుకుని తిరిగి రావడంతో నాలుగో టీ20లో వైభవ్‌కు అవకాశం దక్కలేదు. ఐదో టీ20 నవంబర్ 1న హామిల్టన్‌లో జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది.



ఆసీస్ ను కుప్పకూల్చి..
సిరీస్ గెలిచి..
టెస్టుల్లో తిరిగి నెం.1గా దక్షిణాఫ్రికా

-ఆస్ట్రేలియాపై 176 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఘన విజయం

-2-1 తేడాతో టెస్ట్ సిరీస్ కైవసం, తిరిగి నంబర్ 1 ర్యాంకుకు దక్షిణాఫ్రికా

-ఆరు వికెట్లతో హార్మర్, మూడు వికెట్లతో రబాడ ఆసీస్‌ను కట్టడి

-రికెల్టన్, ముల్డర్ సెంచరీలతో సఫారీలకు భారీ స్కోర్ అందించిన వైనం

-288 పరుగుల లక్ష్య ఛేదనలో 111 పరుగులకే కుప్పకూలిన ఆస్ట్రేలియా

స్పిన్నర్ సైమన్ హార్మర్, పేసర్ కగిసో రబాడ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చడంతో, చివరి టెస్టులో దక్షిణాఫ్రికా 176 పరుగుల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయంతో సఫారీ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకోవడమే కాకుండా, ఐసీసీ టెస్ట్ టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకుంది.సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో 288 పరుగుల సవాలుతో కూడిన లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా, చివరి రోజు పేలవ ప్రదర్శనతో కేవలం 111 పరుగులకే ఆలౌట్ అయింది. నాలుగో రోజు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడంతో ఆసీస్ గట్టి పోటీ ఇస్తుందని భావించినా, దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి తలవంచింది.ఆఖరి రోజు ఆట ప్రారంభంలోనే కగిసో రబాడ తన ప్రతాపం చూపించాడు. కేవలం 14 పరుగులిచ్చి మూడు కీలక వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బతీశాడు. మాథ్యూ రెన్షా (0), మార్నస్ లబుషేన్ (2), ట్రావిస్ హెడ్ (16)లను పెవిలియన్‌కు పంపి సఫారీలను విజయానికి చేరువ చేశాడు. ఈ క్రమంలోనే రబాడ టెస్టుల్లో 350 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించిన జోష్ ఇంగ్లిస్ (4) రనౌట్ కావడం ఆసీస్‌ను మరింత కష్టాల్లోకి నెట్టింది.ఆ తర్వాత స్పిన్నర్ సైమన్ హార్మర్ రంగంలోకి దిగి ఆసీస్ పతనాన్ని పూర్తి చేశాడు. అలెక్స్ క్యారీ (6), బ్యూ వెబ్‌స్టర్ (0)లను స్వల్ప వ్యవధిలో ఔట్ చేశాడు. కామెరాన్ గ్రీన్ (27), నాథన్ లియాన్ కాసేపు పోరాడినా, హార్మర్ వారి ప్రతిఘటనకు తెరదించాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ (10), జోష్ హేజిల్‌వుడ్ (0)లను కూడా ఔట్ చేసి, 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులిచ్చి 6 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత పునరాగమనం చేసింది. ర్యాన్ రికెల్టన్ (101), వియాన్ ముల్డర్ (115) సెంచరీలతో చెలరేగారు. ఆరో వికెట్‌కు 154 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు 387 పరుగుల భారీ స్కోరు అందించారు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 329 పరుగులు చేయగా, ఆస్ట్రేలియా 429 పరుగులతో 100 పరుగుల ఆధిక్యం సాధించింది. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించడంతో దక్షిణాఫ్రికా చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. డర్బన్‌లో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ గెలవగా, గెబెర్హాలో జరిగిన రెండో టెస్టులో సఫారీలు గెలిచి సిరీస్‌ను సమం చేసిన విషయం తెలిసిందే.

సంక్షిప్త స్కోర్లు:దక్షిణాఫ్రికా: 329 & 387 (వియాన్ ముల్డర్ 115, ర్యాన్ రికెల్టన్ 101; మిచెల్ స్టార్క్ 3/65)

ఆస్ట్రేలియా:లిలి 429 & 111 (నాథన్ లియాన్ 33లి, కామెరాన్ గ్రీన్ 27; సైమన్ హార్మర్ 6/16, కగిసో రబడ 3/39)

వైభవ్‌ను స్వేచ్ఛగా ఆడనివ్వండి..
అతడే భవిష్యత్తు: సనత్ జయసూర్య



-15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌కు మంచి పెట్టుబడి అని చెప్పిన జయసూర్య

-యువ ఆటగాడిపై ఒత్తిడి పెట్టొద్దని, సహజంగా ఆడనివ్వాలని సూచన

-అభిషేక్ శర్మను ఆల్-రౌండ్ ప్లేయర్‌గా అభివర్ణించిన లంక మాజీ కెప్టెన్

శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సనత్ జయసూర్య భారత యువ క్రికెటర్లపై ప్రశంసల వర్షం కురిపించారు. ముఖ్యంగా, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్ భవిష్యత్తుకు ఒక మంచి పెట్టుబడి అని ఆయన అభివర్ణించారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.వైభవ్ ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, అయితే అతని దూకుడైన బ్యాటింగ్ ఇప్పటికే ప్రత్యేకంగా నిలుస్తోందని జయసూర్య అన్నారు. "అతడిని తన సహజమైన ఆటను ఆడనివ్వండి. అతడి పని అతడిని చేయనివ్వండి. అలా చేస్తే, భారత క్రికెట్‌కు అతను ఒక మంచి పెట్టుబడి అవుతాడు" అని ఆయన సూచించారు. యువ ఆటగాడిపై అనవసరమైన అంచనాలు, ఒత్తిడి పెట్టవద్దని టీమ్ మేనేజ్‌మెంట్‌కు సలహా ఇచ్చారు.మరో భారత ఆటగాడు అభిషేక్ శర్మను కూడా జయసూర్య ప్రశంసించారు. .

కివీస్‌పై భారీ ఓటమి.. కెప్టెన్ అయ్యర్ కెప్టెన్సీపై నీలినీడలు

-నాలుగో టీ20లో కివీస్‌పై 87 పరుగుల భారీ తేడాతో భారత్ ఓటమి

-కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వం, బ్యాటింగ్‌పై వెల్లువెత్తిన విమర్శలు

-అయ్యర్ కెప్టెన్సీలో బౌలింగ్ ప్రణాళికలు సరిగా లేవన్న మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

-టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు పరుగుల పరంగా ఇది రెండో అతిపెద్ద పరాజయం

-సిరీస్ ఇప్పటికే గెలిచినప్పటికీ, ఈ ఓటమితో అయ్యర్ కెప్టెన్సీపై చర్చ



భారత టీ20 జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యూజిలాండ్‌తో ఆక్లాండ్‌లో జరిగిన నాలుగో టీ20లో టీమిండియా 87 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలవడంతో, అయ్యర్ కెప్టెన్సీతో పాటు అతని బ్యాటింగ్ ఫామ్‌పైనా ప్రశ్నలు మొదలయ్యాయి.ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ ఇప్పటికే వరుసగా మూడు విజయాలతో కైవసం చేసుకుంది. అయితే, శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఓటమి తీరు జట్టులోని కొన్ని లోపాలను స్పష్టంగా బయటపెట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. గ్లెన్ ఫిలిప్స్ (49 బంతుల్లో 107), మైఖేల్ బ్రేస్‌వెల్ (25 బంతుల్లో 65) విధ్వంసకర బ్యాటింగ్‌తో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన భారత్ 172 పరుగులకే కుప్పకూలింది. టీ20 క్రికెట్ చరిత్రలో పరుగుల పరంగా భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమి కావడం గమనార్హం.ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 11 బంతుల్లో 22 పరుగులు చేసి ఆడమ్ మిల్నే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అంతకుముందే సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వంటి కీలక బ్యాటర్లు త్వరగా ఔట్ కావడంతో ఛేదన కష్టాల్లో పడింది. ఈ దశలో జట్టును ఆదుకోవడంలో కెప్టెన్‌గా అయ్యర్ విఫలమయ్యాడు.అయ్యర్ కెప్టెన్సీ వ్యూహాలపై భారత మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డెత్ ఓవర్ల కోసం అర్ష్‌దీప్ సింగ్, భువనేశ్వర్ కుమార్ వంటి స్పెషలిస్ట్ బౌలర్లను కాపాడుకుండా, వారిని ముందుగానే ఉపయోగించడాన్ని కైఫ్ తప్పుబట్టారు. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్ 250కి పైగా పరుగులను మూడుసార్లు ప్రత్యర్థికి సమర్పించుకుందని ఆయన గుర్తుచేశారు.

‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్..

వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!



టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం ‘ఈఎన్ఈ రీపీట్’ . టాలెంట్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు.ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌నునవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

శంషాబాద్‌లో ఘనంగా ‘ఓ నా సిద్ధయ్య’ పాట విడుదల.. హాజరైన సోనూసూద్!



భారతీయ సినీ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతూ శంషాబాద్ ప్రభుత్వ కళాశాల, పాఠశాల మైదానంలో ‘ఓ నా సిద్ధయ్య’ ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ లాంచ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. భారతదేశంలోనే తొలిసారిగా అవుట్‌డోర్ వేదికపై 70ఎంఎం భారీ స్క్రీన్ మరియు డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ఈ పాటను విడుదల చేశారు. అక్టోబర్ 30న శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి భారీ వర్షం కురుస్తున్నప్పటికీ, 5 వేల మందికి పైగా ప్రేక్షకులు తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు ఈ వేడుకను విజయవంతం చేశారు.ఈ గ్రాండ్ ఈవెంట్‌కు ప్రముఖ నటుడు సోనూసూద్ ముఖ్య అతిథిగా హాజరై పాటను లాంచ్ చేయగా, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మరో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో ఇంద్రరామ్, సింగర్ నల్గొండ గద్దర్ నరసన్న, ప్రముఖ గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ బోలే షావలి, నటుడు ఉత్తేజ్‌తో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. పల్లెటూరి నేపథ్యంలో భార్యాభర్తల ప్రేమానుబంధం, కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలిచే తత్వాన్ని ఆవిష్కరిస్తూ తెరకెక్కిన ఈ పాటను సిద్ధు రెడ్డి కందకట్ల నిర్మించగా, సిద్ధయ్య పాత్రలో నటించారు. ఈ వేడుక కేవలం వినోదానికే పరిమితం కాకుండా, ఆటో డ్రైవర్లకు బీమా సదుపాయాలు మరియు కార్మికులకు హెల్మెట్ల పంపిణీ వంటి

దక్షిణాది వారికే ఛాన్స్ ఇవ్వాలి



దక్షిణాది సినిమాల్లో ఉత్తరాది హీరోయిన్లకు ఎక్కువ అవకాశాలు రావడం వెనక వారి చర్మవర్ణమే కారణమని బాలీవుడ్ నటి రాధికా ఆప్టే అభిప్రాయపడింది.దక్షిణాది సినిమాల్లో ఉత్తరాది హీరోయిన్లకు ఎక్కువ అవకాశాలు రావడం వెనక వారి చర్మవర్ణమే కారణమని బాలీవుడ్ నటి రాధికా ఆప్టే అభిప్రాయపడింది. దక్షిణాది తారలు అందంతో పాటు అద్భుతమైన ప్రతిభాపాటవాలతో ఉంటారని, వారిని కాదని ఉత్తరాది వారిని ఎందుకు ఎంపిక చేసుకుంటున్నారని ప్రశ్నించింది. తాజా ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే తన అభిప్రాయం పూర్తిగా నిజం కాకపోవచ్చునని ఆమె పేర్కొన్నది.‘నార్త్ హీరోయిన్లు బాగా తెల్లగా ఉంటారనే కారణంతో దక్షిణాదిలో ఎక్కువ అవకాశాలు వస్తాయని అనిపించేది. నా కలర్ కొంచెం నలుపు. అందుకే సౌత్‌లో ఎక్కువ అవకాశాలు రాలేదేమో. అయితే ఈ విషయంలో వివాదం సృష్టించడం నా ఉద్దేశ్యం కాదు. దక్షిణాది హీరోయిన్లు అద్భుతమైన ప్రతిభావంతులు. అన్ని భాషలను మాట్లాడగలుగుతారు. ముంబయి నుంచి నటీనటులను తీసుకొచ్చి వారి పాత్రలకు డబ్బింగ్ చెప్పించడం కంటే దక్షిణాది వారికే అవకాశాలు ఇవ్వడం మంచిదన్నది నా అభిప్రాయం’ అని రాధికా ఆప్టే చెప్పింది. భాష రాకపోతే పాత్రకు ఏమాత్రం న్యాయం చేయలేమని ఆమె అభిప్రాయపడింది.




ద్వంద్వ ప్రమాణాలపై అనుపమ పరమేశ్వరన్ ఆవేదన

-ఒకప్పుడు తప్పు.. ఇప్పుడు ఒప్పు.. ఆవేదనలో అనుపమ

-సోషల్ మీడియాలో నటిస్తూ బతకలేనని వ్యాఖ్య

-తనకు సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయని వెల్లడి

యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక ఎమోషనల్ పోస్ట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మనుషుల ప్రవర్తనలోని ద్వంద్వ ప్రమాణాలపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించనప్పటికీ, ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.“ఒకప్పుడు మిమ్మల్ని తప్పు చేసినట్టు భావించేలా చేసిన పనులే, పాత్రలు తారుమారైనప్పుడు సర్వసాధారణంగా మారడం విచిత్రంగా ఉంటుంది” అంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో అనుపమ పేర్కొన్నారు. సంతోషంగా ఉండటం, ఇష్టమైన వారిని మెచ్చుకోవడం వంటి చిన్న చిన్న విషయాలను కూడా తప్పుగా చిత్రీకరించారని, పదేపదే వివరణలు ఇచ్చుకునేలా చేసి, క్షమాపణలు చెప్పే స్థితికి నెట్టారని ఆమె వాపోయారు.అయితే, అవే పనులను ఇప్పుడు ఇతరులు ఎలాంటి మొహమాటం లేకుండా బహిరంగంగా చేస్తున్నారని, దీన్నిబట్టి “సమస్య మనం ఏం చేశామన్నది కాదు, అది ఎవరు చేశారన్నదే ముఖ్యం” అని తనకు అర్థమైందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా తన ఫాలోవర్స్‌కు కూడా అనుపమ ఒక విజ్ఞప్తి చేశారు. ఎవరి కామెంట్‌కు రిప్లై ఇచ్చానో పోల్చి చూస్తూ తనకు ట్యాగ్‌లు, మెసేజ్‌లు పెట్టవద్దని కోరారు. “నాకు సోషల్ మీడియాకు అతీతంగా సొంత బాధ్యతలు, పోరాటాలు ఉన్నాయి. ఒత్తిడి కోసం ఆన్‌లైన్‌లో నటిస్తూ బతకలేను” అని ఆమె స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితం ఒక ప్రేమ వ్యవహారం వల్ల మానసిక ప్రశాంతత కోల్పోయానని చెప్పిన అనుపమ, ఇప్పుడు ఈ పోస్ట్ పెట్టడంతో ఇది ఎవరిని ఉద్దేశించిందనే చర్చ జరుగుతోంది.



సూర్య ‘సీన్’ ట్రైలర్ వచ్చేసింది.. దీపావళికి థియేటర్లలో నవ్వులు, యాక్షన్!

స్టార్ హీరో సూర్య అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘సీన్’ సినిమా ట్రైలర్ శనివారం విడుదలైంది. యువ సంచలన దర్శకుడు జిత్తు మాధవన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్‌ను సూర్య తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. “హత్య, మిస్టరీ, క్రేజీనెస్... దానికి తోడు బోలెడంత నవ్వు! ఈ దీపావళికి మీ కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి థియేటర్లలో ‘సీన్’ సినిమాను ఆస్వాదించండి” అని ఆయన పోస్ట్ చేశారు. ఈ చిత్రం నవంబర్ 6న దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది.ట్రైలర్ ఆరంభంలో, ఇన్బరాజ్ (సూర్య) పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకోవడంతో మొదలవుతుంది. ఉన్నతాధికారి స్టీఫెన్ (లాల్) ఆఫీసుకు రావాలని పదేపదే ఆదేశించినా పట్టించుకోకుండా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటాడు. దీంతో, స్టీఫెన్ పోలీసులను పంపి ఇన్బరాజ్‌ను అరెస్ట్ చేసి తీసుకురమ్మని ఆదేశిస్తాడు. అయితే, సహకరించాలని కోరిన పోలీసులతో ఇన్బరాజ్ సరదాగా ప్రవర్తిస్తాడు. అవసరమైతే ఎత్తుకునైనా తీసుకురావాలని ఆర్డర్ ఉందని చెప్పడంతో, ఏమాత్రం బెదరకుండా తనను ఎత్తుకెళ్లమన్నట్టుగా చేతులు, కాళ్లు చాపి నవ్వులు పూయిస్తాడు.ఆ తర్వాత స్టీఫెన్ ఆఫీసులో, ఉద్యోగం మానేసి ఏం చేస్తావని అడిగితే, రాజకీయాల్లోకి వెళతానని ఇన్బరాజ్ సమాధానం ఇస్తాడు. మరోవైపు, ఇంట్లో పనిమనిషి కోసం ప్రకటన ఇస్తే, ఆ ఉద్యోగానికి మాయ (నజ్రియా) వస్తుంది. ఇక ఈశ్వర్ (నస్లెన్) అనే క్రూరమైన, తెలివైన నేరస్థుడిని పట్టుకోవాలంటే, అతనికి సరిసమానమైన తెలివితేటలు ఉన్న అధికారి కావాలని ట్రైలర్‌లో చూపించారు. ఈశ్వర్ పాత్రలో నస్లెన్ నటిస్తున్నాడు. “నేను నీకు సమానమా?” అంటూ సూర్య తనదైన శైలిలో చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటుంది.యాక్షన్, మిస్టరీతో పాటు కామెడీకి కూడా పెద్దపీట వేసినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఇందులో హీరోయిన్ నజ్రియా కూడా కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో కనిపించడం విశేషం. గతేడాది డిసెంబర్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ చిత్రాన్ని జగరం స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇప్పటివరకు ‘సూర్య 47’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి సుషిన్ శ్యామ్ సంగీతం అందిస్తుండగా, వినీత్ అగస్త్యన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మొత్తానికి ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com